1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com

అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికీ ప్రభుత్వం కృషి

నవతెలంగాణ -నకిరేకల్

తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కురిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నకరేకల్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు పద్మశాలి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య, మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుస్సా సత్యనారాయణ, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు రావిరాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు పరీక్ష కోసం ఉచిత కోచింగ్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ ద్వారా ఎస్బిఐ ప్రొబేషనరీ ఆఫీసర్ పరీక్ష కోసం 2023-24 విద్యా సంవత్సరంలో 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు నల్గొండ జిల్లాలో ఉచిత కోచింగ్‌ను నిర్వహించనున్నట్టు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి టి.విజేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హులైన మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను అక్టోబర్10వ తేదీ లోపు కలెక్టర్ ఆఫీసు లోని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయము నందు సమర్పించాలని కోరారు. ఇతర వివరాల కోసం 9494345471,7981196060 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ .లక్ష్మీనారాయణ



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

వైద్య ఆరోగ్యశాఖలో 104 కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 104 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 2వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారికి మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ 2008లో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పద్ధతిలో కాంట్రాక్టు ఉద్యోగులుగా ఎంపికై సేవలందిస్తున్న వీరిని వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6 వరకు రిలే నిరాహార దీక్షలు అనంతరం 7న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా నాయకులు పెంజర్ల సైదులు, 104 కాంట్రాక్టు ఉద్యోగులు శ్రావణ్ కుమార్, మజీద్ అలీ, శివ, చరణ్, స్వప్న, వెంకటయ్య, సునీత, కళ్యాణి, లావణ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన జూలకంటి



నవతెలంగాణ- మిర్యాలగూడ

ఇటీవల అనారోగ్యాని గురైనా మిర్యాలగూడ మండలంలోని జప్తివీ రప్పగూడెం గ్రామానికి చెందిన చిలుముల శ్రీకాంత్, సంద్రల ప్రశాంత్ కు యం .యల్ .సి నర్సి రెడ్డి ద్వారా మంజులైన సి.ఎం సహాయనిధి చెక్కులను బుధవారం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అందజేశారు. చిలుముల శ్రీకాంత్ కు 2 లక్షలు, సం ద్రల ప్రశాంత్ కు లక్షా రూపాయలు మొత్తం 3లక్షలు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, నాయకులు పేలప్రోలు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు పట్టణకేంద్రంలో చేపట్టిన సమ్మె బుధవారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో 8 ప్రకారం ఏరియాస్ తో సహా వేతనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కరిమునిస నాయకురాలు టీ దుర్గా, ఆర్. మంగమ్మ, సరోజా, సైదమ్మ, చిట్టెమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనం పెండింగ్ బిల్లులు, కనీస వేతనం 26 వేలు నిర్ణయించే వరకు సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెం పల్లి సత్తయ్య తెలిపారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో డీఈవో ఆఫీసు ఎదుట జరుగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె 7వ రోజు కొనసాగింది. సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఇప్పుడు ఇచ్చే వేతనానికి అదనంగా 2000 పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించి 18 నెలలు దాటినప్పటికిని ఇంతవరకు అతిగతి లేదని, ప్రకటించిన నాటినుండి ఏరియర్స్ తో సహా కలిపి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ,యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ,జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు, దండ పుష్పలత, వేముల ఇంద్ర, బొజ్జ అలివేలు, పందుల ముత్యాలు, జడల యాదమ్మ, చిన్నాల వెంకటమ్మ, బోరేసి నిర్మల, జాకటి లక్ష్మమ్మ, కొండ రాములమ్మ, గోవర్ధనమ్మ, జానమ్మ, మాణిక్యమ్మ, ముత్తమ్మ, కలమ్మ, బేబమ్మ, రమణమ్మ, శంకరమ్మ, ఎల్లమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్ తో సహా చెల్లించాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి ఎంఈఓ ఆఫీస్ ఆవరణంలో మధ్యాహ్న భోజన కార్మికులు 7వ రోజు నిరవధిక సమ్మె సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన హామీ రూ. 2వేల వేతనం పెంపు ప్రకటనను అమలు చేయాలని, డిమాండ్‌చేశారు. ఈ



సమ్మెకు డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పోకల శశిధర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్‌మండల అధ్యక్షులు కార్యదర్శి పోలగోని యాదమ్మ, ఉమాదేవి, రుతమ్మ, బిక్షవమ్మ, రేణుకా, స్వప్న, పద్మ, వెంకటమ్మ, ప్రమీల, పిచ్చమ్మ, కౌసల్య, కలమ్మ, ఇంద్రమ్మ, నర్సమ్మ, అనసూయ, మల్లమ్మ, లక్ష్మి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ముఖ్యమంత్రి గౌరవ వేతనం పెంచుతున్నట్లు ప్రకటించిన నాటి నుండి ఏరియర్స్ తో సహా కలిపి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు . బుధవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు పెండింగ్ బిల్లులు కొత్త మెనుకు బడ్జెట్ ప్రకటించేంతవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీరుడు రాజ్యలక్ష్మి , సింగనేని కన్నయ్య , తోటి కృష్ణయ్య , పర్సగోని యాదమ్మ , బోయపల్లి సత్యం, అద్దంకి పుష్ప , శ్రీరాముల యశోద, బొల్లెపల్లి యాదమ్మ ,అద్దంకి యాదమ్మ తదితరులు ఉన్నారు.

చండూరు : మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్ తో సహా చెల్లించాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం చండూరు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎడోవ రోజు నిరవధిక సమ్మె సందర్భంగా బొట్టు శివ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు కార్యదర్శి గంజి కృషయ్య, పుషలత, సైదులు, కవిత, రేణుక, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

నందికొండ అన్ని విధాలుగా అభివృద్ధి

- ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండను అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత ఒక బీఆర్ఎస్‌కి దక్కిందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం నందికొండ మున్సిపాలిటీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నివాస గృహలకు 58జీవో ప్రకారం క్రమబద్ధీకరించిన 258 ఇండ్ల పట్టాలు, పెద్దవూర మండలం, పోతునూరు గ్రామ పేద ప్రజలకు నివాసిత గృహలకు పంపిణీ కార్యక్రమాన్ని ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ తో కలిసి పంపిణీని చేశారు.ఆనంతరంమట్లాడుతూ...రెండున్నర యేండ్లు ఛాలెంజ్ గా తీసుకొని కేసీఆర్ అండతో నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసికెళ్తున్నానని గత పాలకుల హయాంలో లేని అభివృద్ధి బిఆరెస్ హయాంలో చేసి చూపిస్తున్నామని అన్నారు.ఎన్ని అవమానాలు,ఎన్ని నిందలు పడ్డ అనుకున్నది సాధించి తీరుతానని ప్రజలకు హామీనిచ్చారు. అంతకు ముందు నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలోని రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలో పథకాలు సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం సాగర్ నందికొండమున్సిపాలిటీ మరియు పెద్దవూరా మండలం లోని తుంగతుర్తి, పోతునూరు, నిమ్మనాయక్ తాండ గ్రామాల మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ



చేసి, సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్,టీషర్ట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి అబ్బిడి కృష్ణ రెడ్డి,నందికొండ మున్సిపల్ చైర్మెన్ కర్ణ అనూష -శరత్ రెడ్డి,హలియా, నిడమానూర్ మార్కెట్ చైర్మెన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి,రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, సాదం సపంత్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మెన్ మంద రఘువీర్ (బిన్ని)పాక్స్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ మంగ్త నాయక్,పాక్స్ వైస్ చైర్మెన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఆర్ఎల్ఎస్ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు రవి నాయక్, ఏబిబిఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ బిక్షనాయక్, గజ్జల లింగారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మమ్మ-వెంకటేశ్వర్లు,సర్పంచ్ లు రావుల శ్రీను, తుమ్మ దుర్గమ్మ, బానోత్ నజీ -శంకర్, మార్కెట్ డైరెక్టర్ లు పొదిలా శ్రీనివాస్, హరికృష్ణ,నందికొండ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవులదొడ్డి రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

నిధులు సీఎం కేసీఆర్ వి..అభివృద్ధి ఘనత ప్రభాకర్‌రెడ్డి ది

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ - చండూరు

మునుగోడు నియోజకవర్గానికి నిధులు సీఎం కేసీఆర్ వి... ఈ ప్రాంత అభివృద్ధి చేసే ఘనత మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిది అని మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం చండూరులో నూతన ఆర్డీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు ఇటీవల మునుగోడు ఉప్పు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ సహకారంతో బుధవారం ఆర్డీవో కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ కి దగ్గర ఉన్న మునుగోడు వెనుకబాటుకు గురైందన్నారు. 2018లో ఉన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తను ఏ నాడు కూడా మునుగోడు ప్రాంతాన్ని పట్టించుకోలేదు అన్నారు. కనీసం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కూడా ప్రజల్లో చేర్చే లేదన్నారు. అలాంటి అసమర్థత వ్యక్తి అని విమర్శించారు. తను స్వయంగా ప్రజల్లోకి వచ్చి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేర్చాను అన్నారు. ఆయన రాజీనామాతో గత పది నెలల క్రితం జరిగిన ఉప ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకున్న సందర్భంగా ఈ నియోజకవర్గానికి 550 కోట్ల నిధులతో ఈ ప్రాంతమంతా పరుగులు పెడుతుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందన్నారు.అభివృద్ధి పనులు అడ్డుకునే పనుల్లో వారికి బుద్ధి చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీ లు ఇస్తామని అనే వారు వారి అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ లు ఏమయ్యాయి . అసలు కాంగ్రెస్ కే గ్యారంటీ లేదు వాళ్ళ మాటలకు గ్యారంటీ ఎలా ఉంటది అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీని ఎవ్వరు కూడా నమ్మి స్థాయిలో లేరన్నారు. అంత ముందు కు మంత్రికి పలువు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఆర్ వి కరణ్ , మునుగోడు ఆర్డీవో దామోదర్ రావు, ఎంపీపీ పల్లె



కళ్యాణి, చండూర్ జెడ్పిటిసి కర్నాటీ వెంకటేశం, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న కౌన్సిలర్లు, ఎంపీడీవో యాకూబ్ నాయక్, నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసి లు,ఎంపీపీలు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాటల వెంకన్న, పట్టణ అధ్యక్షులు బూతురాజు దశరథ,బిఆర్ఎస్ నాయకులు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిలో ముందున్నాం

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ- నకిరేకల్

దేశంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్‌గా ఉందని విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి నకిరేకల్ పట్టణంలో పీఆర్‌టీయూ ప్రాంతీయ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో తెలంగాణ రాష్ట్రంలో తలసరి ఆదాయం 1.12 లక్షలు కాగా ప్రస్తుతం 3.17 లక్షలు గా ఉందన్నారు. తలసరి విద్యుత్ వినియోగం 1116 యూనిట్లు కాగా ప్రస్తుతం 21 60 యూనిట్లుగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనా దక్షత వలనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ఆకలి చావులు, ఆత్మహత్యలను నివారించిందని పేర్కొన్నారు. సృష్టించిన సంపదను ప్రజలకు పంచి వారిని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కేసీఆర్ పాలన సాగుతుందన్నారు. ఆకలి సూచిలో భారతదేశం 116 వ స్థానంలో ఉందన్నారు పాకిస్తాన్ బంగ్లాదేశ్ కంటే మన దేశం వెనుకబడిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తో పాటు పి ఆర్ టి య నాయకులు పాల్గొన్నారు.



రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి

నవతెలంగాణ -మాడుగులపల్లి

రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరిచే విధంగా మూడు వ్యవసాయ చట్టాలు తీసుకువచ్చి రైతు వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేయడానికి ప్రయత్నం చేసిందన్నారు. రైతుల కేంద్ర ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఆసంఘం మండల అధ్యక్షులు దేవి రెడ్డి మల్లారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, శ్రీకర్, రవి,సంపత్, లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, చారి,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో మహిళ పట్ల వ్యవహరించిన తీరుపై నిరసనగా బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాస్కర్ రావు దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో గృహలక్ష్మి పథకంలో ఇళ్ళు కేటాయించాలని అడగగా సహనం కోల్పోయిన ఎమ్మెల్యే బూతులు తిట్టడం దుర్మార్గం అన్నారు.ఆమెను సభ నుండి బహిష్కరించడం పట్ల అక్కడ ఉన్నవారిని



విస్తు పోయేలా చేసిందన్నారు.ఎమ్మెల్యే తన స్థాయిని మరిచి ఇలా తిట్టడం ఏమిటని, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వాలని అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. అవమానకరమైన సంఘటనను సీపీఎం పార్టీ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తూ న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు చల్లబొట్ల ప్రణీత్ రెడ్డి, పతాని శ్రీను, కోడిరెక్క వెంకన్న,రెమడాల భిక్షం,వడ్డెగాని సైదులు,పుట్ట రేనయ్య,పుట్ట సంపత్, యాదయ్య , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ -కట్టంగూర్

గ్రామాల సమగ్రాభివృద్ధి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని పామనగుండ్ల గ్రామంలో 20 లక్షలతో నిర్మించే ఆరోగ్యకేంద్ర భవనం, ఎరసానిగూడెం గ్రామంలో 30 లక్షలతో బీటీ రోడ్డు మరమ్మతులు, 10 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులు, మూడున్నర కోట్లతో పరడ నుండి ఏపీ లింగోటం వరకు నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి, కట్టంగూర్ లో పెద్ద వాగు పై నాలుగు కోట్ల తో రెండు చోట్ల బ్రిడ్జి నిర్మాణాలకు,మండల కేంద్రంలో అయ్యప్ప గుడి వీధిలో పది లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు, మల్లారం గ్రామంలో మల్లారం నుండి ఐటిపాముల వరకు మూడు కోట్ల నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు పనులను, కురుమర్తి గ్రామంలో మార్కెట్ స్థలంలో 68 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక వైవిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని 227 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు



పత్రాలను, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీ జెల్లా ముత్తు లింగయ్య,జెడ్పీటీసీతరాల బలరాములు, పిఎస్ఈఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, ఆయా గ్రామాల సర్పంచులు వడ్డే సైదిరెడ్డి, సిలిగిరెడ్డి వినోద శేఖర్ రెడ్డి, పుట్ట సృజన వెంకటరెడ్డి, గుర్రం సైదులు, దాసరి సంజయ్ ఎంపిటిసిలు పాలడుగు హరికృష్ణ, ఎడ్ల పురుషోత్తం రెడ్డి, బీరెల్లి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ .స్వామినాథన్

- వైఎస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

వ్యవసాయ రంగం రైతు అభ్యున్నత కోసం జీవితాన్ని అంకితం చేసిన హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కి రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ మాట్లాడుతూ దేశంలో స్వామినాథన్ కమిటీ నివేదిక ద్వారా వ్యవసాయ రైతు



సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు లభించేయన్నారు ఆహార ఉత్పత్తులు పెరుగుతుండడంతో పాటు కరువు ఆకలి చావును నియంత్రణ చర్యలు తీసుకోబడ్డాయన్నారు. దేశంలో స్వామినాథన్ సిఫారసులు అమలు చేయడమే ప్రభుత్వం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం చిట్యాల మండల అధ్యక్షులు లడే రాములు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ దండు రవి బోయపల్లి శీను శివ మల్లేష్ నరసింహ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10 శాతం మందికేనా రుణమాఫీ !

- పూర్తిస్థాయిలో జరగని రుణమాఫీ
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ- చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంకులో దాదాపు రైతులు 5000 ఖాతాలున్నప్పటికీ ఇంకా మహిళా సంఘాలు ఉన్నప్పటికీ, ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రుణమాఫీ కేసీఆర్ ప్రభుత్వం చెప్పినటువంటి రుణమాఫీ 2018లో తీసుకున్న వారికే చెల్లుతుందని రుణమాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. చింతపల్లి మండలంలో నాలుగు బ్యాంకులలో ఉన్నటువంటి రైతులు రుణమాఫీ ఇంకెప్పుడు వస్తుందో అని ఎదురుచూస్తున్నారు. మండలంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో ,మాల్‌లోని ఆంధ్రప్రదేశ్ వికాస్ బ్యాంకులో 90శాతం రుణమాఫీ వర్తించినప్పటికీ, మాల్‌లో ఉన్న ఎస్‌బీఐ,చింతపల్లి లో ఉన్న ఎస్‌బీఐ బ్యాంకులో మాత్రం రైతులకు 10 శాతం రుణ కావడం ఏంటని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఇలా ఉన్నప్పటికీ చింతపల్లి మండలంలోని కురుమేడు లోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో మాత్రం రుణమాఫీ 25 శాతం మాత్రమే అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంకులో రుణం తీసుకున్న రైతులు 5000 మంది ఉన్నప్పటికీ లబ్ధిదారులు 3800, మందికి వర్తించిందని, ఇందులో మాత్రం 1400 మందికి మాత్రం 30, 40 ,వేలు మరియు,లక్ష వరకు రుణమాఫీ వర్తించిన రైతులు



1400 మందికే వర్తించిందని మిగతా 2400 మందికి 30, 40 వేలు 50 వేలు, లక్ష వరకు ఉన్న రైతులకు మాత్రం ఎందుకు వర్తించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా 2018 డిసెంబర్ 11 లోపే రుణం తీసుకున్నామని కొంతమందికి మాత్రమే వర్తించి మాకెందుకు వర్తించదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అన్ని బ్యాంకులూ కలిపి సుమారుగా 50 శాతం మందికే రుణమాఫీ వర్తించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పనిసరిగా లక్ష రూపాయలు రుణమాఫీ వర్తింపజేసి రైతులను ఆదుకోవాలని మరి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

నాకు రుణమాఫీ వర్తించలేదు
రైతు గాదరి జంగయ్య



నేను కూడా ప్రభుత్వం చెప్పినటువంటి నిబంధన మేరకే 2018 డిసెంబర్ 11 లోపే వ్యవసాయ రుణం తీసుకున్నారని నాకు మాత్రం ఎందుకు వర్తింపజేయలేదు. తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని రుణమాఫీ వర్తింపజేయాలి.

సగం మందికే ఎలా వర్తిస్తుంది
రైతు నెలకంటి కృష్ణయ్య



రైతు రుణమాఫీ లక్ష రూపాయల లోపు ఉన్న వారికి 2018 సంవత్సరంలో తీసుకున్న వారికి రుణమాఫీ వర్తిస్తుందని చెప్పిన కేసీఆర్, చింతపల్లి మండలంలోని అన్ని బ్యాంకులలో 50 శాతం మందికే ఎలా వర్తిస్తుంది. మిగతా వారికి ఎలా వర్తించదు. అందరికీ రుణమాజీ చేయాలి.

బంగారం రుణా మాఫీ తర్వాత వర్తిస్తుంది
పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్

పంజాబ్ నేషనల్ బ్యాంకులో పంట రుణాలు,బంగారు రుణాలపై లోను తీసుకున్న వాళ్లకు రుణమాఫీ తర్వాత వర్తిస్తుంది. ప్రభుత్వం వారికి నివేదిక పంపించాం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
గురువారం | అక్టోబర్ 05. 2023 | www.navatelangana.com

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-చిలుకూరు

రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.బుధవారం మండలంలోని జానకినగర్, దూదియాతండా, శీత్లాతండా,నారాయణపురం, సీతారామపురం, చిలుకూరు, రామాపురం, ఆర్లగూడెం గ్రామాలలో గడపగడపకు ఆరు పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలో



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెడతామని ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు బజ్జూరి వెంకట్‌రెడ్డి, ఎడవెల్లి వుల్లారావు, ఎస్‌కె.సొందుమియా, కొల్లు నాగయ్య పాల్గొన్నారు.

బీసీలకు పెద్దపీట వేసిన మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో బీసీలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పెద్దపీట వేశారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు అన్నారు.ఇటీవల నియమాకం జరిగిన పీపీ కొంపెల్లి లింగయ్యయాదవ్, అడిషనల్ పీపీ నాతి సవేందర్‌గౌడ్ లను బుధవారం స్థానిక దిగుమతి హమాలి సంఘం కార్యాలయంలో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడ్డాక మంత్రి జగదీశ్‌రెడ్డి బీసీలకు అనేక పదవులు కట్టబెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో కిరాణామర్చంట్, అండ్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడిలక్ష్మీనారాయణ, పెద్దగట్టు ఆలయ చైర్మెన్ కోడి సైదులు యాదవ్, హమాలీసంఘం నాయకులు ఉపేందర్, నాగరాజు, భూపాల్, పరిశీ,లింగస్వామి, సైదులు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.





పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీపీ చింత కవితరాధారెడ్డి అన్నారు.బుధవారం మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో 5వ వార్డులో సీడీపీ నిధుల నుండి రూ.10 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణపనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. సీసీరోడ్డుపనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం,వార్డు సభ్యులు ఆత్కూరిశేషు, షేక్ రఫీ, సురేష్, రంగయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఓటుహక్కుపై అవగాహన అవసరం

- అదనపు కలెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో అర్హులైన యువత ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని ఆదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక అన్నారు. బుధవారం ప్రత్యేక స్వీప్ కార్యక్రమంలో గెలుపొంది ప్రత్యేక బస్‌లో హైదరాబాద్ వెళ్తున్న విద్యార్థులకు జెండా ఊపి ప్రారంభించారు.విద్యార్థులకు జిల్లాలో ఎన్నికల సందర్భంగా స్వీప్ కార్యక్రమంలో ఓటు ఆవశ్యకత పై చేపట్టిన పాటలు, పద్యాలు, నాటకాలపై ప్రథమ బహుమతి పొందిన వివిధ పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు ఎన్నికల కమిషన్ అదేశాలమేరకు హైదరాబాద్‌లో ప్రదర్శనలు చేపట్టాలన్నారు.ఇందుకోసం స్వీప్ నోడల్ అధికారి డీఈఓ అశోక్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీపీఆర్‌ఓ రమేశ్‌కుమార్‌లతో కలిసి పాఠశాల విద్యార్థులు వైశాలి, వైష్ణవి, స్పందన, శృతి, ఆదర్శ దీప్తి, శ్రీనాధ్, సంపూర్ణ, సింధు, ధనలక్ష్మి అలాగే కళాశాల విద్యార్థులు సంధ్యారాణి, తేజశ్విని, రేణుక, ప్రియ, కృష్ణవేణిలను గైడ్‌ల సమక్షంలో ప్రత్యేకబస్ ద్వారా పంపించామన్నారు.



అక్రమకేసులను ఎత్తివేయాలి


నవతెలంగాణ-తుంగతుర్తి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోసం జరిగిన పోరాటంలో పెట్టిన కేసులను ఎత్తివేయాలని తుంగతుర్తి అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు.నియోజకవర్గ కేంద్రంలో నిర్మించాల్సిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ లు కలిసి వేరే చోట నిర్మించాలని ప్రకటించారన్నారు.నియోజకవర్గ కేంద్రంలోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తున్న మల్లెపాక సాయిబాబు, పెద్ద బోయిన అజయ్, గాజుల మహేందర్, పులిపంపుల సైదులు తదితర అఖిలపక్ష నాయకులను అర్ధరాత్రి దౌర్జన్యంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తిప్పుతుంటే అందుకు నిరసనగా తుంగతుర్తి ప్రజలు తుంగతుర్తిలోనే నిర్మించాలని ధర్నా నిర్వహించారు.ధర్నా చేసిన వారిలో వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాలలో నివసించే వారు ఉన్నారన్నారు. వారు ఐదున్నరేండ్లుగా కోర్టు చుట్టూ తిరుగుతూ తిప్పలు పడుతున్నారని తెలిపారు. తుంగతుర్తి అభివృద్ధి కోసం జరిగిన పోరాటం కాబట్టి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోసం జరిగిన పోరాటంలో పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, మండల అధ్యక్షులు గాజుల మహేందర్ , కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన నాయకులు కొండ రాజు, గంగరాజు, మామిడి సోమన్న, బొంకూరి మధు, రవి, బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని ఎల్లాపురం గ్రామానికి చెందిన తాటికొండ రంగారెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటని ఆ పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ పగడాల మట్టేష్ అన్నారు.బుధవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఆయన పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి పూలమా లలేసి నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశాడన్నారు.పార్టీ నాయకులుగా కొన సాగుతూ ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నా రన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. అనంతరం మృతుని కుమా రులు వెంకటరెడ్డి, సుధా కర్‌రెడ్డిలను పరా మర్శిం చారు.ఎల్లవేళలా కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలనాయకులు తురికొండ వెంకటేశ్వర్లు మాతంగి ఏసురత్నం, ఆర్లపూడి వీరభద్రం, దిద్దకుంట్ల అమరారెడ్డి, బొడ్డుపల్లి వెంకటయ్య, కొప్పులసంజీవరెడ్డి పాల్గొన్నారు.



నూతన ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన ఆర్డీఓ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆర్డీవో సూర్యనారాయణ శాలువా పూలదండలతో సన్మానించారు. అనంతరం జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇళ్ల స్థలాల గురించి ఆర్డీవోతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి, డీఏఓ దేవకర్ణ, అనిల్‌కుమార్, నలవరాద భవాని, గంటపంగ విక్రమ్, శ్వేత, సరస్వతి, మోహినుద్దీన్, పావని,రాధిక పాల్గొన్నారు.



కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

2008 నుండి డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పాయింట్ పద్ధతిలో ఎన్నికైన డ్రైవర్లు, డేటా ఆపరేటర్ల,ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టులు, సెక్యూరిటీ గార్డులు 15 ఏండ్ల నుండి రాష్ట్రంలో కరోన ప్రమాదాన్ని కూడా లెక్క చేయకుండా ,ఉద్యోగ భద్రత లేకుండా పని చేస్తున్న కానీ ప్రభుత్వం వేతనాలు పెంచి క్రమబద్దీకరణ చేయక పోవడం ఏమిటని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రశ్నించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు104 సిబ్బంది దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 29.10.2001 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 104 సిబ్బంది వాహనాలు పూర్తిగా నిలిపివేసిన సందర్భంగా ఉద్యోగ భద్రత కలిపిస్తామని సీఎం హామీ ఇచ్చి నేటికీ అమలు చేయక పోవడం అన్యాయమన్నారు.వేతనాలు ఏజెన్సీ ద్వారా కాకుండా ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా చెలించాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లను కంప్యూటర్ ఆపరేటర్లు గా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు రాజు, మరి, నాగరాజు, గుండా శ్రవణ్ కుమార్, గుంటూరు రామ్మోహన్, మాణిక్యం,కె.వెంకన్న, రమేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



జన చైతన్య ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణంలో జన చైతన్య ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని స్వాతి యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ డాక్టర్ అనంత శేఖర్ అన్నారు.బుధవారం ట్రస్ట్ సభ్యులను ఆయన ఘనంగా సన్మానించి అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి పూర్తి చేసుకున్న అనంతరం తాను జీతం కోసంఎక్కడో కార్పొరేట్ హాస్పిటల్లో పనిచేయకుండా తన పుట్టిన ప్రాంతమైన హుజూర్‌నగర్ ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో స్వాతి యాక్సిడెంట్ హాస్పిటల్ ప్రారంభించి నామమాత్ర ఫీజులతో వైద్యం చేస్తుందన్నారు.తమ హాస్పిటల్‌కు తరచూ యాక్సిడెంట్ కేసులు రావడం వాటిలో అధికంగా రక్తం ఎక్కువ లాస్ అయిన కేసులు రావడం జరుగుతుందన్నారు అటువంటి సందర్భంలో జన చైతన్య ట్రస్టు సభ్యులకు తెలియజేయగానే 30 నుంచి 50 నిమిషాల్లో ప్రమాదంలో ఉన్న వ్యక్తికి కావాల్సిన రక్తదానం అందించి వారి ప్రాణాలను కాపాడుతున్నారన్నారు అధిక రక్తం పోయి గాయాలపాలైన వారికి సకాలంలో వారికి కావలసిన రక్తం లభించకపోయినట్లయితేప్రాణాలు పోయే అవకాశం కూడా ఉందన్నారు.స్నేహితులంతా ట్రస్ట్ సభ్యులుగా ఏర్పడి రక్తదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, రక్తదాన శిబిరాలు కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పినపరాళ్ల వంశీ, ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి రమేశ్, కోశాధికారి బీవీ శ్రీపతి, సభ్యులు శివ, గణేష్, కిరణ్, సాయి, డైరెక్టర్ రాంబాబు ,విజయసాయి, ఉపేందర్, నాగార్జున, రాజు, రాజేష్, జాకీర్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ వైద్యశాలలపై డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో అనధికారికంగా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ వైద్యశాలలపై డీఎంహెచ్ఓ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుఫిర్యాదులు అందడంతో సుమారు 5 ఆర్ఎంపీ వైద్యశాలలపై జిల్లా వైద్యాధికారి దాడులు జరిపారు.అనధికారికంగా వైద్యం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, అలాంటి వైద్యశాలలను సీజ్ చేస్తామని తేల్చి చెప్పారు. మెడికల్ దుకాణంలో కూడా సంబంధిత ఫార్మాసిస్టులు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫార్మాసిస్టులు లేకుండా మెడికల్ నడపరాదని, మందులు ఎలా అమ్ముతారని ప్రశ్నించారు.ఇంకా దాడులు ముమ్మరంగా చేస్తామని హెచ్చరించారు.26వేల ప్లేట్లు ఉన్న పేషెంట్లను కూడా ఆర్ఎంపీలు తమ వద్ద ఉంచుకొని వైద్యం ఎలా చేస్తారని ప్రశ్నించారు.వారి వెంట జిల్లా వైద్యులు కల్యాణచక్రవర్తి , పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.



ప్రోటోకాల్ పాటించని ఎంపీడీఓ

నవతెలంగాణ-నూతనకల్

ఎంపీడీఓ ఇందిరా సమయపాలన , ప్రోటోకాల్ పాటించడం లేదని స్థానిక ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి ఆరోపించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఫోన్ ద్వారా సమాచార ఇచ్చిన 15 నిమిషాలలోపే అక్కడికి వెళ్లేసరికి దసరా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముగించేసారని ఆరోపించారు.అలాంటప్పుడు తనను పిలవడం ఎందుకని, ఇలా అవమానపరచడం ఎందుకని ప్రశ్నించారు.ఎంపీడీవో ఇందిరా చాలా కాలం నుండి ప్రోటోకాల్ పాటించడం లేదని, తరచూ జరుగుతున్న కార్యక్రమాలకు తనని పిలవకపోవడంతో పాటు అవమానానికి గురి చేస్తున్నారన్నారు. ఇలా చేస్తున్నందుకు గతంలో ప్రశ్నించినందుకు కారుతో ఎంపీడీఓ తనపై యాక్సిడెంట్ చేయించడంతో తనకు, కుమారునికి గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా వారిలో మార్పు రావాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్థానిక ఎంపీటీసీ గా, ప్రజాప్రతినిధిగా ప్రోటోకాల్ పాటించని అధికారులను ప్రశ్నించే హక్కు తనకు ఉందా లేదా అని అధికారులను ప్రశ్నించారు.

గృహలక్ష్మీ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గృహలక్ష్మీ లబ్దిదారులకు బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు.గృహలక్ష్మీ పథకం నిరుపేదలకు వరంలాంటిదన్నారు.ఇళ్లు లేని నిరుపేదలు సొంత జాగా ఉంటే ప్రభుత్వం ఇంటిని నిర్మించుకోవడానికి రూ. 3 లక్షల ఆర్థికసాయం అందజేస్తుందన్నారు.ఈ సందర్భంగా 298మంది లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్, బీఆర్ఎస్ తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందరెడ్డి, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత,పీఏసీఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, ఎంపీఓమారయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాకుబ్‌నాయక్ పాల్గొన్నారు.



రైతులను ఎమ్మెల్యే బెదిరించడం సరికాదు



నవతెలంగాణ-పాలకవీడు

విద్యుత్ సక్రమంగా సరఫరా కావడం లేదని ప్రశ్నించిన రైతన్నలపై కేసులు పెడతామని ఎమ్మెల్యే సైదిరెడ్డి బెదిరించడం సరికాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విమర్శించారు.రెండు రోజుల కింద ఎల్లాపురం, సింగారం గ్రామాల రైతులు దర్శించర్ల సబ్‌స్టేషన్ ముందు విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలని ధర్నా నిర్వహించారు.ఆ క్రమంలో అటుగా వచ్చిన ఎమ్మెల్యే సైదిరెడ్డికి సమస్యను మొరపెట్టుకుంటే, పరిష్కరించడానికి ప్రయత్నించాల్సింది పోయి రైతులని దూషిస్తారా, కేసులు పెడతామని బెదిరిస్తారా అని ప్రశ్నించారు.సెప్టెంబర్ చివరి తేదీ లోపు సాగర్ నీరు వదులుతారని చెప్పిన మీరు ఇప్పటివరకు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఎందుకు నీటిని విడుదల చేయించలేకపోయారని నిలదీశారు.ఇప్పటికైనా మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యుత్ సరఫరాను నిరంతరాయంగా కొనసాగే విధంగా,సాగర్ నీటిని విడుదల చేయించి పంటలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులు, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ పగడాల మట్టేష్, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య,మండల నాయకులు ఏసురత్నం, తురికొండ వెంకటేశ్వర్లు, ఆర్లపూడి వీరభద్రం, అమరారెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- వాస్తవాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి
- సీపీఐ(ఎం)రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి

నవతెలంగాణ- సూర్యాపేట

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో కమ్యూనిస్టులపై, అభ్యుదయ వాదులపై జరుగుతున్న తప్పుడుప్రచారాన్ని తిప్పికొట్టాలని సీపీఐ(ఎం)రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక మల్లు వెంకట నర్సింహారెడ్డిభవన్‌లో జరిగిన సోషల్ మీడియా జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.తప్పుడు భావజాలాన్ని, కల్పిత కథలను ప్రచారం చేస్తూ ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నారని తెలిపారు.ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య అనైక్యతను సృష్టిస్తూ ప్రజల మధ్య కుల,మతాల మధ్య వైరుధ్యాలను సృష్టిస్తూ ప్రజల ఐక్యతకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజల్లో సెంటిమెంట్ రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు సోషల్ మీడియాను బీజేపీ వాడుకుంటుందన్నారు. ఆ పార్టీ చేస్తున్న తప్పుడు కట్టుకథలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు చైతన్యవంతం చేయాలని కోరారు.సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ మట్టిపల్లి సైదులు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు, జిల్లా కో కన్వీనర్లు కోటగోపి ధనియాకుల శ్రీకాంత్,వీరబోయిన రవి, జిల్లా కమిటీసభ్యులు వేల్పుల వెంకన్న, మడ్డి అంజిబాబు, చిన్నపంగనర్సయ్య, తుమ్మసతీష్, ఉప్పుల రమేష్, ఎం.రాంబాబు, వెలుగుమధు, చేగువేరా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమీషన్ పెంచేందుకు తన వంతు సహకరించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి క్యాంపు కార్యాలయంలో రేషన్ డీలర్లు మర్యాదగా కలిసి కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం ఆయన్ను సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల సమస్యలను అర్థం చేసుకొని వారి కమీషన్ పెంచిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం కార్యదర్శి రాగం లింగయ్య, సీహెచ్.నాగేంద్రబాబు ధనమూర్తి,పాషా, నాగేశ్వర్‌రావు, శ్రీను, రమేశ్, సతీష్,సాయినాథ్, అచ్చిరెడ్డి, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యవతి, సరస్వతి, సంధ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



డీఆర్‌డీఏ పీడీపై చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్‌కు ఫిర్యాదు చేసిన దళిత అధికారి

నవతెలంగాణ-సూర్యాపేట

సెప్టెంబర్ 20వ తేదీన చివ్వెంల మండల కేంద్రంలో జరిగిన ఉపాధి హామీ సోషల్ ఆడిట్ సందర్భంగా దళిత అధికారి అయిన తనను డీఆర్‌డీఏ పీడీ సుందరి కిరణ్‌కుమార్ బహిరంగంగా వేదిక మీది నుండి దిగిపో అంటూ దురుసుగా ప్రవర్తించి అవమానపరిచినందుకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని చివ్వెంల ఏపీఓ ఇరుగు నాగయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాదులోని ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యకు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఏపీఓల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్ర నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగంపల్లి నర్సయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ నాయకులు శిరీష తదితరులు పాల్గొన్నారు.





వరికి అసలైన ప్రత్యామ్నాయం ఆయిల్‌ఫామ్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

వరికి అసలైన ప్రత్యామ్నాయం ఆయిల్‌ఫామ్‌సాగని మండల వ్యవసాయధికారి మహ్మద్ జానిమియా అన్నారు.మండలపరిధిలోని బాలెంల రైతు వేదికలో ఆయిల్‌ఫామ్ సాగుపై బుధవారం రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌ఫామ్‌సాగుపై దృష్టి సారించాలన్నారు.మండలంలో నీటివనరులు పుష్కలంగాఉన్నాయని, సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు ఉన్నాయన్నారు.ఒకసారి ఆయిల్ పామ్ పంట వేసుకుంటే 25 నుంచి 30 ఏండ్ల పాటు ప్రతినెలా దిగుబడి వస్తుందన్నారు. పంటకు కోతుల సమస్య ఉండదన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరగదన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన గొర్రెల పెంపకం, మేకల పెంపకం, పాడి పరిశ్రమ, నాటు కోళ్ల పెంపకం చేపట్టవచ్చన్నారు.మొదటి నాలుగేండ్లవరకు పంటలుగా కూరగాయలు, పత్తి, మిర్చి, పెసర, మినుములు,బొప్పాయి, అరటి వంటి పంటలు సాగు చేసుకోవచ్చన్నారు.బిందుసేద్యం నుండి 80 నుండి 100 శాతం రాయితీ ఉందన్నారు.ఎకరంలో 57 మొక్కలు నాటుకోవాలని, ఒక మొక్కకు రూ. 20 చెల్లించాలన్నారు.సాగు ఖర్చుల నిమిత్తం ఎకరాకు ఏడాదికి రూ.4200 చొప్పున నాలుగేండ్ల వరకు ప్రభుత్వమే ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ అయేషా, రైతులు శివరాత్రి లింగయ్య, గంట సోమయ్య, శివరాత్రి బుచ్చిరాములు, యాదగిరి, బలగాని కాటంగౌడ్, పేరం లక్ష్మయ్య, భూపతి అశోక్ మొదలగు రైతులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపాలిటీలో బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద మహిళలకు అండగా ఉండాలని ఉద్దేశంతో దసరా కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఓటర్ల జాబితాపై అడిషనల్ కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నియోజకవర్గ స్థాయి ఓటర్ జాబితాపై ఎన్నికల అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ జి వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ జాబితా ప్రకటన వివరాలు పరిశీలించారు. ఇతర అంశాలపై చర్చించారు. పారదర్శకంగా ఇఆర్వో 97 ద్వారా వివిధ రాజకీయ పక్షాల నాయకులకుపై అంశాల గురించి వివరించారు. ఓటర్ జాబితా కొరకు సహకరిస్తున్న వివిధ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆలేరు తహసిల్దార్, అదనపు ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డి, యాదగిరిగుట్ట, ఏసిపి. శివరాం రెడ్డి గుర్తింపు, పొందిన వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆలేరు బంద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నేడు (గురువారం) ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న ఆలేరు బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ఆలేర్ పట్టణంలో బుధవారం రెవిన్యూ డివిజన్ పోరాట కమిటీ సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బంధు విజయవంతం కొరకు వ్యాపార వర్గాలు ప్రజలు బాగాస్వాములు కానున్నారని, రెవెన్యూ డివిజన్ పోరాట సమితి కన్వీనర్, పసుపునూరి వీరేశం, కోకన్వీనర్, మొరిగాడి చంద్రశేఖర్ విలేఖరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు , ఆర్. జనార్ధన్, మొరిగాడి. రమేష్, పద్మ సుదర్శన్, తుంగ కుమార్, కల్లెపు అడవయ్య, గనగాని మల్లేశం, కుర్షిత్ పాషా, చింతకింది కృష్ణ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



●సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామపంచాయతీ కార్మికులకు సమ్మె సందర్భంగా మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రేపు జరిగే చలో హైదరాబాదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు బాబా అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈసందర్భంగా దాసరి పాండు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల విషయంలో విష వైఖరిగా ఉందన్నారు. రెండు నెలల క్రితం 34 రోజులపాటు తమ సమస్యలు పరిష్కారం చేయాలని సమ్మె చేసిన సందర్భంగా సంబంధిత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమస్యలన్నిటిని పరిష్కారం చేస్తామని చెప్పడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది. మంత్రిగారు మాట మార్చడం వల్ల మళ్ళీ సమ్మెకు సిద్ధం కావడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యకలశ్రీశైలం, మైసయ్య, సాయిలు, బాలయ్య, కొమ్ము బాలయ్య, కీసర సత్తయ్య, ఇంకా శంకరయ్య, సుశీల, పలమణి మంజుల ,నరసమ్మ లక్ష్మీ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మండలంలోని తుక్కపూర్, బండ సోమారం గ్రామంలో ఎలిమినేటి సందీప్ రెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్ లు నోముల పద్మ మహేందర్ రెడ్డి, నానం పద్మ కృష్ణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు లు పాల్గొన్నారు.

సీఐటీయూ, అంగన్వాడీ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



25 రోజులుగా అంగన్వాడీ కార్మికులు జీతాలు పెంచాలని ధర్నా చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా శాంతియుతంగా ధర్నా చేస్తున్న ప్రభుత్వంకు ఏమాత్రం చీమకుట్టినట్టు లేకుండా పోయింది. బుధవారం హైదరాబాదులో తలపెట్టిన ధర్నాకు అంగన్వాడి టీచర్లకు, హెల్పర్లను ముందస్తుగా వారి ఇంట్లోకి వెళ్లి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ లు మాట్లాడుతూ అంగన్వాడి కార్మికుల పక్షాన సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం హామీలను వెంటనే అమలు చేయాలని పోలీస్ స్టేషన్లో నినాదాలు చేశారు. అరుణ సఫియా బేగం, సుజాత, జ్యోతి, ధనమ్మ, కల్పన, సంధ్యారాణి, రోహిన్ సుల్తానా, నజియా, లక్ష్మి జయలక్ష్మి, రేణుక, ఐలమ్మ నిర్మల, వసంతలను అరెస్టు చేశారు.

ఐఆర్ 15.92 శాతం ప్రకటించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఐఆర్ ను కనీసం 15.92 శాతం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని పెన్షనర్లు పిలుపునిచ్చారు. బుధవారం ఆ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో కడారు రమేష్ బాబు, బొమ్మ కంటి బాలరాజు, భాస్కర్ రెడ్డి, పోలి శంకర్ రెడ్డి,బాలేశ్వర్ ,పి. రాజయ్య,, బిక్షపతి, బి అంబేద్కర్, డి శకుంతల, యమగాని బుగ్గయ్య జానీ మొయినుద్దీన్, శర్మ, సుధాకర్ రెడ్డి, సత్తయ్య, శ్రవణ్ కుమార్, యాదగిరి, బాల నరసయ్యలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి రూరల్

రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో రాయగిరి ఉన్నత పాఠశాలలో చదువుతున్న వాడాయి గూడెం, గచ్చు బావి, కేసారం, యూసుఫ్ నగర్, బాలంపల్లి గ్రామాల విద్యార్థులకు ఉచితంగా సైకిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ అండాలు, రోటరీ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పకీర్ కొండల్ రెడ్డి, పూర్వ అధ్యక్షులు వివర హోటల్ అధినేత సద్ది వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అనీఫ్, కోశాధికారి మల్లేష్, సభ్యులు ఉపేందర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం



●ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి

గ్రామాల సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సాయి నగర్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం పెద్ద రావులపల్లి పిల్లాయిపల్లి దేశ్ముఖ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవం చేశారు. ఫిలాయి పెల్లి గ్రామంలో గౌడ సంఘం బిల్డింగు రూ.30 లక్షలతో, ఎస్సీ కమ్యూనిటీ హాల్ రూ.20 లక్షలతో, రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు పోచంపల్లి మండలానికి కోట్లాది రూపాయలను తో బీటీ రోడ్లు మంచినీటి వసతి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను ఆదర్శంగా నిలిచే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశం జెడ్పిటిసి కోట పుష్పలత మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి అందెల లింగం యాదవ్ పిలాయిపల్లి గ్రామ సర్పంచ్ అందెల హరీష్ యాదవ్ ఎంపీటీసీ బంధారపు సుమలత లక్ష్మణ్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నల్ల మాస్కులతో మౌన దీక్ష

నవ తెలంగాణ-భువనగిరి రూరల్



మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావలసిన జీతాలు మరియు పెండింగ్ బిల్లులు వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున తెలంగాణ మధ్యాహ్న భోజనం పథక వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా 15వ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు కార్మికులు నల్ల మాస్కులు ధరించి మౌన దీక్షతో ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ వంట కార్మికులకు పూర్తి బిల్లులు మరియు పెంచిన జీతం వచ్చేవరకు సమ్మె యధావిధిగా కొనసాగుతుందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ లు వంట కార్మికులపై వేధింపులు ఆపి వారికి వచ్చే పెండింగ్ బిల్లులు ఇప్పించుటకు చొరవ చూపాలని ఆయన సూచించారు. పెంచిన జీతాలు మరియు పెండింగ్ బిల్లులు వచ్చిన మరుసటి రోజే కార్మికులు స్కూల్ లలో వంటలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ, నాయకులు మణెమ్మ, లక్ష్మీ, సంధ్యా, నిర్మల, శ్యామ్, వాణి, సప్న, అనురాధ, అండాలు కృష్ణవేణి, రాజమ్మ లు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పోస్టల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్, టీడీపీ పార్టీల నాయకులు అన్నారు. పోస్టల్ ఉద్యోగులు బుధవారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం ముందు ఒకరోజు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడారు. 8గంటల పని, పెన్షన్తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలన్నారు. సీనియర్ జీడీఎస్ ఉద్యోగులను 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్, సర్పంచ్ కిలోమీటర్ శ్రీహరి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, నాయకులు బంధువుల బాలకృష్ణ రసమల్ల యాదయ్య టిడిపి నాయకులు ఏర్పుల సుదర్శన్ హవ్వారి సుబ్బారావు బల్లెం రామస్వామి, గంట కృష్ణారెడ్డి, శ్రీపతి నర్సిరెడ్డి, రామదాసు సత్యనారాయణ, అప్పిడి వెంకట్ రెడ్డి, చిరంజీవి, భాను, జంగయ్య, సౌమ్య భాస్కర్, వంశీ పాల్గొన్నారు.

భువనగిరి : భువనగిరి ప్రధాన తపాలా కార్యాలయం వద్ద గ్రామీణ తపాలా ఉద్యోగులు వారిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంచలంచలుగా చేస్తున్న ఉద్యమంలో భాగంగా బుదవారం దేశవ్యాప్తంగా గ్రామాలలో ఉన్న తపాలా కార్యాలయాలు మూసివేసి ఒకరోజు సమ్మె కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతాం శెట్టి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు ఎండి ఇమ్రాన్ యువజన కాంగ్రెస్ కర్ణాటక రాష్ట్ర ఇంచార్జ్ జ్యోతిష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ వి సత్తయ్య, జి వెంకటయ్య, దస్సింగ్ ,ఎల్ లక్ష్మీ నరసయ్య, బాల నరసయ్య దేవేందర్, సునీత,సుకన్య,సత్తిరెడ్డి మహేందర్ లింగయ్య 98 విఓ నుండి వచ్చిన బీపీఎంలు బిపిఎంలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

●ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులోని తాళ్లసింగారం గ్రామంలోని కొత్తపేట్‌లో అంతర్గత మురుగుకాల్వలు, గౌడ సంఘం నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బత్తుల రాజ్యలక్ష్మీ, కోరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, నాయకులు బొంగు నాగేశ్‌గౌడ్, వల్లందాసు సతీశ్, ఊదరి నర్సింహా, రమణగోని రఘు పాల్గొన్నారు.

ఓటర్ల తుదిజాబితాపై సమావేశం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



తుది ఓటరు జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించి, జాబితాను వారికి ప్రదర్శించారు. జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 4,39,100 మంది ఓటర్లు ఉన్నారని, రెండవ సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 2.65 శాతం ఓటర్లు పెరిగారని తెలిపారు. ఈ సమావేశంలో ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నుండి కూరవెంకటేశ్, సయ్యద్ ముల్తానిషా, భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎ కిరణ్ కుమార్, జిట్టా వేణుగోపాలరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారతీయ జనతా పార్టీ నుండి నర్లా నర్సింగ్ రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

అల్పాహార పథకం అమలుతీరు పరిశీలన

నవతెలంగాణ-బొమ్మలరామారం

విద్యార్థులు శారీరక మానసిక ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ బడులలో బాల బాలికలను ఆకలి బాధ నుండి దూరం చేయడానికి పాఠశాలల విద్యార్థులకు ఉదయమే అల్పాహారం అందించేందుకు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం రాష్ట్రమంతటా ఈ నెల 6న ప్రవేశపెట్టనుంది. ఆలేరు నియోజకవర్గంలో మొదటిగా బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూలులో అల్పాహారం పథకం ప్రారంభం కానుంది. ఇందుకుగాను బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ దామోదరగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలజ్యోతి, మండల విద్యాధికారి కృష్ణ, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మాదిరిగా బతుకమ్మ పండుగ పురస్కరించుకొని తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను బుధవారం నాడు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే యువతకు క్రీడా సామాగ్రిని అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కొరకు సంక్షేమ పథకాలు చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, జెడ్పిటిసి గోలీ ప్రణీత పింగళ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, గ్రామపంచాయతీ సెక్రటరీ ఇంద్రసేనారెడ్డి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లెపాటి మాధవులు, పంచాయతీ కార్యదర్శి ఉపేష్, వార్డు సభ్యులు జిన్న బాలరాజు, కృష్ణస్వామి, కో ఆప్షన్ సభ్యులు కర్రె మల్లేష్, దాసరి మమత, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కర్రె సత్తయ్య, గ్రామ పెద్దలు కర్రె బీరు మల్లయ్య, మాజీ వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, గోపి పద్మ, కే శ్రీనివాస్ పిఎసిఎస్ డైరెక్టర్ శిఖ సుశీల పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-తుర్కపల్లి

మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ గొంగడి సునీత మహేందర్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో తొమ్మిది లక్షల రూపాయలతో బీసీ కమ్యూనిటీ హాల్ భవనానికి బిలియా నాయక్ తండ గ్రామంలో 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనానికి మూడు లక్షల రూపాయలతో కల్వర్టుకు బద్దూ తండా గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో కలవాటు నిర్మాణము 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనము మాదాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు కు తుర్కపల్లి లో 9 లక్షల రూపాయలతో బీసీ కమ్యూనిటీ హాల్ నాలుగు లక్షల రూపాయలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డులకు రాంపూర్ తండాలో 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనానికి గంధముల గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో బీసీ కమ్యూనిటీ హాల్ భవనానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్ ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్ పలుకుల నవీన్ కుమార్ సర్పంచులు పోగుల ఆంజనేయులు నాంసాని సత్యనారాయణ ఇమ్మడి మల్లప్ప కల్లూరి ప్రభాకర్ రెడ్డి వెన్నకుచి రామ్మోహన్ శర్మ నాగారం మహేందర్ రామావత్ మంజుల మహేందర్ నాయక్ యాట పోషమని పెంటయ్య సురేష్ సాగర్ల వాణి పరమేష్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్లు మోతిరామ్ వెంకటేష్, శ్రీశైలం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మదర్ డెయిరీ సంస్థపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



మదర్ డైరీ సంస్థపై, సంస్థ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డిపై చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని కొల్లూరు పాల సంఘం అధ్యక్షులు దార సురేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, సైదాపురం పాల సంఘం చైర్మన్ బీర్ల ఐలయ్య అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. ఆలేరు పాల సీతలీకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార యూనియన్, లిమిటెడ్ మదర్ డైరీ సంస్థపై, ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశం అనంతరం, మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదపురం పాల సంఘం చైర్మన్ బీర్ల. ఐలయ్య మాట్లాడుతూ గతంలో పనిచేసిన చైర్మన్‌లు లాభాల బాటలో నడిపించారని, ఇప్పుడు ఉన్న చైర్మన్ శ్రీకర్ రెడ్డి సంస్థ ను భ్రష్టు పట్టించారాని అనడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక పాల సేకరణ ధర చెల్లిస్తూ.. ఎప్పటికప్పుడు పాల బిల్లులు చెల్లిస్తున్న శ్రీకర్ రెడ్డి పై అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. 33 సంవత్సరాలుగా పాల సంఘం చైర్మన్ గా కొనసాగిన బీర్ల. ఐలయ్యా ఏ జనరల్ బాడీ మీటింగ్ లో మాట్లాడకుండా సంస్థను గట్టెక్కించేందుకు ప్రయత్నం చేస్తున్న చైర్మన్ శ్రీకర్ రెడ్డి ప్రస్తుత పాలకవర్గ సభ్యుల మీద మాట్లాడినందుకు మేము మాట్లాడాల్సి వస్తుంది. ఈ కార్యక్రమంలో మంతపురి చైర్మన్, పసుల. సతీష్ రెడ్డి, గుండ్లగూడెం, చైర్మన్ మైదం. రంగయ్య, ఆలేరు చైర్మన్ దుడల. సురేష్ గౌడ్,బాదురుపేట చైర్మన్ బి. మధు పాల్గొన్నారు.

వాడీ వేడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరగగా అధికార పార్టీ ప్రతినిధులు సైతం మద్దతు పలికారు, రోడ్ల దుస్థితి బ్రిడ్జిల నిర్మాణం, అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల సమ్మె కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, సర్పంచ్‌ల విద్యుత్ బిల్లులు కట్టబోమని, సదరన్ కోసం రిజిస్ట్రేషన్ల సంఖ్య పెంచడం, విషయాలపై సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ముగింపు సందర్భంగా ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. తీర్మానాలపై అధికారులు స్పందించడం లేదని దీంతో సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అంగన్వాడి టీచర్ల హెల్పర్ల సమ్మెను విచ్ఛిన్నం చేసే రెచ్చగొట్టే విధానాలను సూపర్వైజర్లు చేయొద్దన్నారు. తాళాలు పగలగొట్టి సరుకులను పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తే వారిని నిర్బంధించనున్నట్లు పలువురు తెలపగా ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్ మద్దతు పలికారు. యాదగిరిగుట్ట- రాజాపేట రోడ్డు పొట్టిమర్రి , పారుపల్లి, బేగంపేట బ్రిడ్జిల నిర్మాణం ఇతర వాటిపై సమావేశంలోని సభ్యులందరూ తమ తమ బానిలో అసహనం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలకు వచ్చే విద్యుత్ బిల్లులు తలకు మించిన భారం అవుతున్నాయని చెల్లించబోమని సర్పంచులందరూ మూకుమ్మడిగా తెలిపారు. రఘునాథపురం మండలాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. రాజపేట మండల కేంద్రంలోని రోడ్డు పరిస్థితి అధ్వానంగా ప్రమాదకరంగా ఉందని, మురికి కాల్వలు కూడా ఇబ్బందికరంగా ఉన్నాయని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్ తెలిపారు. వ్యవసాయ అధికారిని మాధవి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ ఏడాది 2500 ఎకరాల సాగు విస్తీర్ణం తగ్గిందన్నారు. ఉద్యానవనాధికారి సైదులు మాట్లాడుతూ వివిధ రకాల పండ్ల తోటలకు ప్రభుత్వం చేయూతనిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారిని డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ ఫీవర్ సర్వే జరుగుతుందని ప్రభుత్వ ఆసుపత్రిలో పలు రకాల టెస్టులను కూడా చేస్తున్నట్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ దూది వెంకటాపురం వద్ద కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలను పంపినట్లు చెప్పారు. ఉపాధి హామీ ఈసీ కరుణాకర్ మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన క్రీడాకాట్లను ఎమ్మెల్యే గొంగిడి సునీత చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు, 10 కోట్ల రూపాయల పనులకు ప్రతిపాదనలను పంపినట్లు చెప్పారు. తోటలను నాశనం చేస్తూ ప్రజలను రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల బెడద నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని రేణిగుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక కోరారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, సూపర్డెంట్ హరితాదేవి, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచందర్, భగీరథ ఏఈ సుమిత్, ఏపీఎం నర్సింలు, సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, వస్పరి ధనలక్ష్మి, మేకల మమత, కరుణాకర్ రెడ్డి , గాడి పల్లి శ్రవణ్ , ఎర్ర స్వరూప, మెండు వెంకట్ రెడ్డి, ఇంజ నరసయ్య, ధర్మేందర్ సింగ్, ఎంపీటీసీలు బుడిగే రేణుక, బొద్దుల మౌనిక, లేగల శ్రీలత, రాపోలు కవిత, దాచేపల్లి రాజు, మేక సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మొదటిసారిగా సమావేశానికి వచ్చిన నూతనంగా నియమితులైన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.

అర్హులైన పేదలకు పథకాలు అందజేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

అర్హులైన పేదలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందజేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలాగని సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి, అనంతరం తాసిల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అన్నేమైనా వెంకటేశం, వడ్లకొండ భారతమ్మ, ఉడుత మైసయ్య, పల్లపు మల్లేష్, విట్టల్ నాయక్, పొట్ట బిక్షపతి, పల్లెపు రామకృష్ణ, తుమ్మల జయమ్మ, నిమ్మల అరుణ, ఇండ్ల జ్యోతి, తుమ్మల జ్యోతి, తుమ్మల గౌతమి, నమూళ్ళ శంకరమ్మ, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

దామాషా ప్రకారం ముదిరాజులకు సీట్లు కేటాయించాలి

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజు జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో పార్టీ పదవులలో సీట్లు కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా స్థాయి సమావేశంజిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ,రాజకీయ, ఆర్థిక , ఉద్యోగ,ఉపాధి రంగాలలో తమ హక్కుల కోసం ఈనెల 15న జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయిలోముదిరాజులతో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ,జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ పాశం సంజయ్బాబు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులుసభ జిల్లా కార్యదర్శి పల్లెపాటి బాలయ్య కుక్కదుగ సోమయ్య, ఇట్టబోయిన గోపాల్, భాష బోయిన రాజేష్ బిస్కుంట్ల , సాధు విజయకుమార్ చిక్కులవెంకటేష్, జిన్నా కృష్ణ, ఉడుత భాస్కర్, ఝాన్సీ పాల్గొన్నారు.

డ్రైయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నీర్నేముల గ్రామంలో నిర్మించే అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత రవి, మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో నిర్మించే అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం ఎంపిటిసి పూస బాలమణి బాలనర్సింహా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గర్దాసు సురేష్, కాటెపల్లి యాదయ్య, పంచాయతి కార్యదర్శులు ఎదుగాని ఉపేందర్, రసూల్ ఆయా గ్రామాల వార్డు సభ్యులు చల్లమల్ల గోవర్ధన్, వడ్డేబోయిన సుగునమ్మ, నాగటి మహేష్, నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, ఏర్వ శేఖర్, పెద్దగొని వెంకటేశం ఆవుల పర్వతాలు, నేమనంది లింగయ్య, పలుగుల మల్లేష్, పబ్బు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంఆర్ఓ

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండలంలోని మొరిపిరాల, కాల్వపల్లి, మోదుగుంట, సింగారం, కొరటికల్, పోతిరెడ్డిపల్లి, ఉప్పలపహడ్, మోదుబావిగూడెం గ్రామాల్లో నిర్వహించే పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎంఆర్ఓ అండాలు సందర్శించి, పోలింగ్ కేంద్రాలలో కరెంట్, ఫర్నిచర్, వాటర్, రాంపు, టాయిలెట్స్, సదుపాయంలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో, సునీత, యాదగిరి, సర్పంచులు, గణగాని మాధవి మల్లేశం గౌడ్, మామిడి లలితమోహన్రెడ్డి, ఉపాధ్యాయులు, బిఎల్‌వోలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఇటీవల వ్యవసాయ పొలంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బండ అంజయ్య జంగమ్మ దంపతుల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఓదార్చి 50వేల రూపాయలు, ఇటీవల మృతి చెందిన తుర్కపల్లి సురేష్ కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సర్పంచ్ తీగల క్రిష్టయ్య, ఎంపీటీసీ సునీత నాగేశ్వర్, బొల్ల శ్రీనివాస్, గరిసె రవి, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ రీజియన్
గురువారం | అక్టోబర్ 05,2023 | www.navatelangana.com

అండర్-17 ఖోఖోలో రాష్ట్రస్థాయికి ఎంపికైన స్పందన

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాలికల ఖోఖో విభాగం సెలక్షన్‌లో జెడ్పీహెచ్ఎస్ శారాజీపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని కే.స్పందన రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యింది. స్పంధన ఎంపిక కావడం పట్ల ఆలేరు మండలంలోని శారాజీపేట గ్రామంలో బుధవారం పాఠశాలలో గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, విద్యా కమిటీ చైర్మన్ ఆడెపు రామ నరసయ్య, ప్రధానోపాధ్యాయులు టి జ్యోతి రాజు, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయుడు జోసెఫ్‌లు స్పందనను అభినందించారు.

సీఐటీయూలో ఆశావర్కర్లు భారీ చేరికలు



గరిడేపల్లి : మండల పరిధిలోని ఆశా వర్కర్లు బీఆర్ఎస్‌కేవీకి రాజీనామా చేసి మాతృ సంస్థ అయినా సీఐటీయూలో బుధవారం చేరారని ఆ సంఘం నాయకులు ఎండి.యాకుబ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా టైంలో ఆశాలతో ప్రభుత్వం వెట్టి చేయించుకుందన్నారు.రాష్ట్రం ఏర్పడకముందు కాంట్రాక్టు వ్యవస్థ లేకుండా చేస్తానని 9 ఏండ్లవుతున్నా పర్మినెంట్ చేయకుండా కనీస వేతనం కూడా అమలు చేయ్యటం లేదని తెలిపారు.ఇప్పటికైనా కనీస వేతనం అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. అనంతరం ఆశావర్కర్లు సమ్మెలోకి పోతున్నట్లు డాక్టర్‌కి సమ్మె నోటీసు ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.ఉమా, బాబమ్మ, పి.సుధా, జయమ్మ, నాగమణి, వెంకటమ్మ, ప్రమీల, మల్లేశ్వరి, రాధ, ఉష, భవాని, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం పీఏ పల్లి మండలం నుండి విడిపోయి ప్రతిపాదిత గ్రామాలతో నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండలంలో నూతన కార్యాలయాలకు భూమి పూజ నిర్వహించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారని సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు.గుడి పల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం మరోసారి రవీంద్ర కుమార్ నాయక్ కు ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు.అనంతరం మండల సాధన సమితి ఆధ్వర్యంలో మంత్రిని, ఎమ్మెల్యేను, ప్రముఖులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,ఎంపీపీ వంగాల ప్రతాప రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వై.వల్లప రెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ,జిల్లా పాలనాధికారి ఆర్.వి.కర్ణన్,అదనపు రెవెన్యూ కలెక్టర్ జె.శ్రీనివాస్,ఎంపీడిఓ వి.మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి, మండల సాధన సమితి కన్వీనర్ మునగాల అంజిరెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ , యువనేత ముచ్చర్ల శ్రీ కాంత్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.



వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



- మెగా జాబ్ మేళాలో గుత్తా ఎమ్మెల్యే భాస్కరరావు

నవతెలంగాణ -మిర్యాలగూడ

వచ్చిన అవకాశాలను చదివిన చేసుకొని జీవితంలో స్థిరపడాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రడ్డి ఎమ్మెల్యే భాస్కరరావు అన్నారు. పట్టణంలో నందిపహాడ్‌లోని టీఎస్ఆర్ గార్డెన్లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్, ఎన్‌బీ.ఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క నిరుద్యోగి ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ద్వారా చేసే కార్యక్రమాలను, సేవలను కొనియాడారు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్ధ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తూ యువత భవితకు బాటలు వేస్తూ భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ఎన్.బి.ఆర్ పేరిట ఫౌండేషన్ ను స్థాపించి విస్తృత సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారన్నారు. నిరుద్యోగ యువత పట్ల ఆశాదీపంగా మారారని కొనియాడారు. జాబ్ మేళాలో ఇంజినీరింగ్, ఐటీ, ఫార్మసీ, బ్యాంకింగ్, ఇన్ ఫ్రాస్ట్రక్షన్, టెలికాం, మార్కెటింగ్, హోటల్ మేనేజ్ మెంట్, ఫైనాన్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్ మొదలగు ఉద్యోగాల భర్తీని 25 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నాయని ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్‌తిప్పన విజయసింహ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎం.పి.పి నూకల సరళ హనుమంత్ రెడ్డి, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మెన్ కుందూరు వీరకోటి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు అంగోతు హతిరాం నాయక్, ధర్మ పాల్ రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, బాసాని గిరి, మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుపై స్పెషల్ డ్రైవ్

- ఫామ్ వీక్‌గా ప్రకటన
- రైతు వేదికల్లో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహనా సదస్సులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ఆయిల్ ఫామ్ సాగుపై రైతు వేదికల్లో వారం రోజులపాటు అవగాహనా సదస్సులు నిర్వహించనున్నట్టు, నేటి నుండి 11వరకు ఆయిల్‌ఫామ్ వరంగా ప్రకటించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని కలెక్టర్ ఎస్ వెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని 82 రైతులు వేదికల్లో షెడ్యూల్ ప్రకారం అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం 2023-2024 గాను 10,500 ఎకరాలన్నారు.ఇప్పటివరకు 1,410 ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తయిందని మిగిలిన 9100 ఎకరాలను సాగు చేసే విధంగా ప్రతి ఏఈఓ కృషి చేయాలన్నారు .స్థిరమైన, నమ్మకమైన ప్రతినెల ఆదాయం ఇచ్చేది ఆయిల్ ఫామ్ మాత్రమేనని రైతులకు వివరించాలని పేరొన్నారు.అంతర పంటలుగా పాడిపశువులు, గొర్రెలు, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, ద్వారా అధిక అదనపు ఆదాయం లభిస్తుందన్నారు.ప్రభుత్వం అందించే రాయితీలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక ఎకరం సాగుకు మొక్కలపై, బిందు సేద్యంపై, అంతరపంటల సాగు కోసం ఎరువుల యాజమాన్యం కొరకు రూ.50 వేల రాయితీ కల్పించబడిందన్నారు.ఆయిల్ సాగు కు ప్రభుత్వ రాయితీలు:ఒక ఎకరంలో 57 మొక్కలు 9 మీటర్ల దూరంలో నాటుకోవాలి. ఒక్కొక్క మొక్క విలువ రూ 200, కాగా రైతు కేవలం 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది అని.ఒక ఎకరానికి 1140 చెల్లించాలి అని అన్నారు. అలాగే ఒక ఎకరానికి పురుగు మందుల కొనుగోలు కు, ఎరువుల కొనుగోలుకు, అంతర పంటలు సాగు చేసినందుకుగాను మొదటి నాలుగు సంవత్సరాల వరకు,ప్రతి సంవత్సరం ఎకరానికి 4200 చొప్పున రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయబడుతుంది అని తెలిపారు.బిందు సేద్యం పై ఎస్సీ రైతులకు 100 శాతం రాయితీ, సన్న కారు చిన్న కారు బీసీ రైతులకు 90 శాతం రాయితీ, ఇతర రైతులకు 80 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని ఒక రైతు కుటుంబానికి 12.50 ఎకరాల వరకు బిందు సేద్యంపై రాయితీ వస్తుందని పేర్కొన్నారు.



కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ కృష్ణార్పణం

- జిల్లాలో కాంగ్రెస్ నాయకులు ఎత్తుగా లావుగా ఎదిగినట్లే ఫ్లోరోసిస్ పెరిగింది
- పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు రెండు పడకల గదుల నిర్మాణం

నవతెలంగాణ- దేవరకొండ

కాంగ్రెస్ దొంగలకు అధికారం అప్పగిస్తే తెలంగాణ కృష్ణార్పణం అని విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణ శివారులో రూ.25.31 కోట్లతో నిర్మించిన 544 డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తో కలిసి ప్రారంభించారు . అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ ,బీజేపీ లు తెలంగాణను సర్వ నాశనం చేశారన్నారు. ప్రజలలో అపవాదం సృష్టించేందుకు సన్నాయి నొక్కులు నొక్కుతూ పెట్టేవాడు చెడ్డవాడు, పెట్టని వాడు మంచివాడు అనే పద్ధతిలో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎత్తుగా, లావుగా ఎదిగినట్లే, ఫ్లోరోసిస్ వారిలాగే పెరిగిందని ఆరోపించారు. పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు రెండు పడక గదుల నిర్మాణం చేపట్టామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రం చేపట్టని పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గెలుపు ఎప్పుడో ఖాయం అయ్యిందన్నారు. జిల్లాలో వచ్చే ఎన్నికల్లో 12 కి 12 ఎమ్మెల్యే స్థానాలు మళ్లీ బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్, జె .శ్రీనివాస్ ,గృహ నిర్మాణ పీడి రాజకుమార్ ,పంచాయత్ రాజ్ ఎస్ ఈ తిరుపతయ్య, ఆర్డీఓ శ్రీరాములు, ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,వైస్ చైర్మన్ రహత్ అలీ,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, కమిషనర్ వెంకటయ్య, తాసిల్దార్ సంతోష్ కిరణ్, టీవీఎన్ రెడ్డి,స్థానిక సర్పంచ్ మునుకుంట్ల విద్యావతివెంకట్ రెడ్డి,కౌన్సిలర్లు హన్మంత్ వెంకటేష్ గౌడ్,విరమోని అంజి గౌడ్,పొన్నబోయినభూదేవిసైదులు, మహమ్మద్ రైస్,ముడవత్ జయప్రకాష్ నారాయణ, రాజియా సుల్తానా,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్నానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.మండలపరిధిలోని వేపలసింగారం గ్రామంలో రూ. 18లక్షల రూపాయలతో నిర్మించిన రామాపురం మేజర్ బ్రిడ్జి వంతెన, కరక్కాయలగూడెం గ్రామంలో రూ.49.10లక్షల రూపాయలతో నిర్మించిన వంతెనలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలో అంతర్గత రహదారులు, కల్వర్టు నిర్మాణాలు చేపట్టే ప్రజలకు ఉపయోగపడేలా చేశామన్నారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచులు కీత జయమ్మ, ధనమూర్తి, అన్నెం శిరీషాకొండారెడ్డి, సలీమా రంజాన్‌భేగం, ఎంపీటీసీలు మచ్చ వెంకటేశ్వర్లు, ముడెం గోపిరెడ్డి, ఎస్ఎస్పీ పంచాయతీరాజ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేస్తాం

పేద ప్రజల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అని, అర్హులైన నిరుపేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో 30 మంది లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పట్టాలు, ఇంటి స్థలాలు లేని 220 మంది పేదలకు ఇంటి స్థలాల పట్టాలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. అనంతరం కల్యాణలక్ష్మీ చెక్కులను, క్రీడాకారులకు స్పోర్ట్స్‌కిట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జడ్పీటీసీ కోప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ సలీమా, రంజాన్‌బేగం, ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పేదలకు వరం : గొంగిడి సునీత



రాజాపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజాపేట మండలంలో గృహ లక్ష్మి మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు . రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. మండలంలో 323 మందికి లబ్దిదారులను గుర్తించడం జరిగిందన మిగతా వారికి అందరికీ ఇస్తామని తెలియజేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు ,గృలక్ష్మి, షాదీ ముబారక్ ,కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు,24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయంలో పార్టీ కార్యకర్తలకే మూడు రంగులు వేసిన వారికి బిల్లు ఇచ్చారని, పదిమందికిమంజూరు చేసి ఇద్దరికీ ఇచ్చి మిగతా 8 మంది వి కాంగ్రెస్ పార్టీ లీడర్ జేబులోనికి వెళ్లేవని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీపీ బాలమణి, ఎంపిటిసి చామకూర గోపాల్ గౌడ్ పిఎసి ఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, అర్కల దాల్ రెడ్డి గొల్లపల్లి రామిరెడ్డి జాల మధుసూదన్ రెడ్డి గోపిరెడ్డి , స్వరూప, ఎంపీటీసీ కవిత, కరుణాకర్ రెడ్డి ,బూర్గు భాగ్యమ్మ పరిమళ, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని ఎల్లగిరి కైతపురం, ధర్మోజిగూడెం గ్రామాలలో రూ.1 కోటీ 40 లక్షల హెచ్ఎండిఏ నిధులతో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల శిలాఫలకాలను బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం దసరా పండుగ కానుకగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.తెలంగాణ వచ్చినంక ఆడపడుచులకు బతుకమ్మ చీరలు ఇవ్వడం కేసీఆర్ కానుకగా బతుకమ్మ చీరలు అని అభివర్ణించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఒక్క గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.కెసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,పిఎసిఎస్ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,సర్పంచులు రిక్కల ఇందిరసత్తిరెడ్డి,గుడ్డేటి యాదయ్య,చిన్నం లావణ్యమల్లేష్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్,ఉపసర్పంచ్ సాయిరెడ్డి బుచ్చిరెడ్డి,వార్డు సభ్యులు యాదయ్య,యాదిరెడ్డి సంతోష్,పద్మ,పద్మారెడ్డి,పద్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినుల మానవహారం

- జిల్లా ఏర్పాటు చేయాలని ప్రతిజ్ఞ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమంలో భాగంగా మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన నిరవధిక నిరాహార దీక్ష బుధవారం నాలుగువ రోజుకు చేరుకోగా దీక్షలకు మద్దతుగా కళాశాలల విద్యార్థినిలు మానవహారం , ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు సంఘీభావం తెలుపాలని కోరారు.అన్ని అర్హతలు,అవకాశాలు వున్న మిర్యాలగూడను జిల్లా చేయాలని జిల్లా ఏర్పాటు విషయంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తిసుకోవాలని కోరారు.కార్యక్రమంలో యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్,బిసి సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత,ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుల శ్రీనివాస్,జయరాజు,రాజు,జోసెఫ్, దనావత్ ఉషా నాయక్ తదితులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావు అన్నారు. బుధవారం డీఎంహెచ్వో కార్యాలయంలో గర్భస్థ పూర్వ లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధ చట్టంలో భాగంగా జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిశువుకు స్కానింగ్ పేరిట ఎవరైనా బ్రూణ హత్యలకు పాల్పడితే, లింగ నిర్ధారణ చేసిన సంబంధిత స్కానింగ్ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో వివిధ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మొదటి కాన్పులో ఆడపిల్ల ఉండి రెండవ గర్భంతో ఉన్న వారిపై ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో నిఘ పెట్టామన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ భ్రూణ హత్యలు ఆడపిల్లల ప్రాధాన్యతపై పాంప్లెంట్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు అన్ని గ్రామాలలో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ వినోద్, డి పి ఆర్ ఓ వెంకటేశ్వరరావు, ఎన్జీవోలు డాక్టర్ ప్రమీల, శివలింగం, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



ఎంబీబీఎస్ సీట్లు సాధించడం అభినందనీయం

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బీసీ విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడం ఎంతో అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పద్మశాలి భవనంలో చిలుకూరి వెంకటేశ్వర్లు, కృష్ణవేణి దంపతుల తేజస్వి, వి క్రాంతి, మోహన్ దీప్ విద్యార్థులు ఉచిత ప్రభుత్వ ఎంబిబిఎస్ సీట్లు లభించడంతో వారిని పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిపోలు వెంకటపతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీరా పంకాజ్ యాదవ్ ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. పర్వతాలు, బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, ఎస్‌పిటి మార్కెట్ చైర్మెన్ మార్కెట్ అధ్యక్షులు మిరియాల సోమయ్య,మత్స్యకారుల సొసైటీ రాష్ట్ర నాయకులు యాదగిరి ముదిరాజ్, వెంకన్న, రామదాసు,సిరంశెట్టి రమేష్, మిర్యాల ధనుంజయ, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి, కర్నాటి యాదగిరి, మార్గం సతీష్ కుమార్, వల్ల కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హాలియా



ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం హాలియా పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు ముదిరాజ్ మహాసభ టౌన్ అధ్యక్షుడు పుట్ట దుర్గారావు అధ్యక్షతన ఇటీవల నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ కులానికి చెందిన పలువురు మత్స్య కార్మిక సంఘ చైర్మన్లు, సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, సంఘ నాయకులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.. అనంతరం ముదిరాజ్ కుల అభివృద్ధి, సంఘం బలోపేతంపై చర్చించారు.. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కట్టంగూరు మండలం గంగదేవి గుడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ డిస్ట్రిక్ట్ సర్వీస్ కమిటీ చైర్మన్ రౌతు వీరబ్రహ్మం పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, మాజీ జోన్ చైర్మన్ ఎర్ర శంభు లింగారెడ్డి, పూర్వ అధ్యక్షులు కందాల లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన



నవతెలంగాణ - నాంపల్లి

మునుగోడు ఉప ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నాంపల్లి మండల కేంద్రం నుండి కొండమల్లేపల్లి వరకు వరకు 22 కిలోమీటర్లు, నాంపల్లి నుండి చండూరు మండలం ఇడికూడ గ్రామం వరకు 16 కిలోమీటర్లకు మొత్తం 36 కిలోమీటర్ల రహదారికి 56 కోట్ల రూపాయలతో మంజూరైన అయిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర గీత కార్మిక సహకార సంఘం చైర్మెన్ పల్లె రవికుమార్, నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎసిఎస్ డైరెక్టర్ కుంభం కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి కోరే యాదయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మునగాల సుధాకర్ రెడ్డి, నాగులవంచ శ్రీలత నరేందర్ రావు, పోగుల వెంకటరెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, పానుగంటి వెంకన్న గౌడ్, మాల్ మార్కెట్ డైరెక్టర్ నడింపల్లి యాదయ్య, కడారి శ్రీశైలం యాదవ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సఫావట్ సర్దార్ నాయక్, విష్ణువర్ధన్ సాగర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ చేయాలని మంత్రికి వినతి

ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో గత 20 రోజులుగా నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని నిరవధిక రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్న నాయకులు మంత్రి జగదీష్ రెడ్డికి ఈ సందర్భంగా పాత తాలూకా కేంద్రమైన నాంపల్లి ని గుర్రంపోడు, మర్రిగూడ, చింతపల్లి మండలాలతో కలిపి రెవెన్యూ డివిజన్ చేయాలని వినతి పత్రం అందజేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన చండూరు రెవిన్యూ డివిజన్‌లో నాంపల్లి మండలాన్ని కలపవద్దని, సాధ్యం కాకపోతే నాంపల్లి మండలాన్ని దేవరకొండ డివిజన్ లోనే కొనసాగించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని ఆశాల వినతి

డబుల్ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన చేయడానికి నాంపల్లి మండలానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిడ్డికి తమ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఆశ వర్కర్స్ మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, ఎదుళ్ళ కవిత, ఎదుళ్ళ సునీత, లలిత, అండాలు, శైలజ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ అభివృద్ధికి సైనికునిల్లా పనిచేయాలి

- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కొత్త పాత అని తేడా లేకుండా బీఆర్ఎస్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి కోరారు. బుధవారం గుండాల మండలం వేల్మజాల గ్రామం నుండి 200 మంది,రాజపేట మండలం పుట్టగూడెం నుండి 100 మంది,తుర్కపల్లి మండలం కొండాపురం నుండి 150 మంది బిఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో కెసిఆర్ హైట్రిక్ సాధించి ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు.ఆలేరులో కూడా గొంగిడి సునీత మహేందర్రెడ్డి హైట్రిక్ సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాజపేట మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్,జాల సర్పంచ్ గుంటి మదుసూదన్ రెడ్డి నాయకులు జస్వంత్,గుర్రం నరసింహులు, జిల్లా బిక్షపతి,రాములు నాయక్,మడత లక్ష్మణ్ ,సంఘీ బాలకృష్ణ ,సంఘ వేణుగోపాల్ ,మూగల శ్రీనివాస్ ,మహేశ్వర మహేందర్ రెడ్డి, గోపాల్ దాస్ వెంకన్న ,పాల్గొనగా బిఆర్ఎస్ లో చేరిన వారిలో తుర్కపల్లి మండలం నుండి తుటి సత్తయ్య,తుటి శ్రీనివాస్,తుటి పాండు,బర్ల పోశయ్య ,రాజపేట మండలం నుండి మాడావత్ సీతారాం నాయక్, నరేష్ ,మాలోత్ రాజేందర్ నాయక్ ,గుండాల మండలం నుండి జెర్రిపోతుల యాదగిరి ,కొమ్మ గళ్ళ అరుణ్ కుమార్ ,జర్రిపోతుల మధు ,పరమేష్ తదితరులు ఉన్నారు.

రెండు నియోజకవర్గాల్లో 4.39 లక్షల ఓటర్లు

- కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

నవ తెలంగాణ-భువనగిరి రూరల్



జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 4 లక్షల 39 వేల 100 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టరు టి వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన ఓటర్ల తుది జాబితాను విడుదల చేసి మాట్లాడారు. భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 1,05,404 మంది పురుషులు, 1,05,958 మంది స్త్రీలు కలిపి మొత్తం 2,11,362 మంది ఓటర్లు ఉన్నారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 1,14,388 మంది పురుషులు, 1,13,332 మంది స్త్రీలు, 18 మంది థర్డ్ జెండర్స్ కలిపి మొత్తం 2,27,738 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో 18 నుండి 19 సంవత్సరముల వయస్సు గల ఓటర్లు భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 7,338 ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 7,077 మంది కలిపి మొత్తం 14,415 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఇవిఎం, వివిప్యాట్ మొబైల్ వాహనాల ద్వారా 406 ప్రాంతాలలో ఓటు వేసే విధానంపై ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. రెండవ ఓటరు సవరణ ముసాయిదా జాబితా 21-8-2023 నుండి రెండవ ఓటరు సవరణ తుది జాబితా తేది. 04-10-2023 నాటికి మొత్తం 11,629 మంది ఓటర్లు పెరిగారని, వీరిలో భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 1663 మంది పురుషులు, 2866 మంది స్త్రీలు కలిపి మొత్తం 4529 మంది ఓటర్లు పెరిగారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 3052 మంది పురుషులు, 4038 మంది స్త్రీలు, 10 మంది థర్డ్ జెండర్స్ కలిపి మొత్తం 7100 ఓటర్లు పెరిగారని, మొత్తం 2.65 శాతం పెరిగారని తెలిపారు.



తండాల అభివృద్ధికి కేసీఆర్ కృషి-గుత్తా,ఎమ్మెల్యే

- పంచాయతీ భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ-మిర్యాలగూడ

తండాల అభివృద్ధికి కేసీఆర్ కృషి చేస్తున్నారని శాసనమండలి చైర్మెన్గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే భాస్కరరావు అన్నారు. మండలంలోని కాల్వపల్లి తండాలో 20 లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా కాల్వపల్లి తండా గ్రామానికి ఇప్పటి వరకు 8 కోట్ల 10 లక్షల 67 వేల 626 రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎం.పి.పి నూకల సరళ హనుమంత్ రెడ్డి, మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, ఎం.పీ.డీ.ఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, సర్పంచ్ నామ అలెగ్జాండర్, మంజ్యా నాయక్, దొండ రామరాజు, రవీందర్ నాయక్, ఎం.పి.టి.సి తలకొప్పుల సైదులు, మాజీ ఎం.పి.టి.సి జెట్టి లింగయ్య, బిక్ష్య నాయక్ పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కూసకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



గిరిజన అభివృద్ధి లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలను ప్రారంభించి మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా మండల కేంద్రలో గిరిజన గరుకుల పాఠశాల మంజూరు చేస్తామని మంత్రి సత్యావతి రాథోడ్ హామి మేరకు మండల కేంద్రంలో బాలుర గిరిజన గురుకుల పాఠశాలను మంజూరు చేస్తూ సీఎం కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. రూ.2 కోట్లతో మండల కేంద్రంలో బంజారా భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో బతుకమ్మ చీరల పంపిణీ, స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, వాయిస్ ఎంపీపీ రాజు నాయక్, నాయకులు కత్తుల లక్ష్మయ్య, సర్పంచులు శ్రీహరి యాదయ్య దోనూరు జైపాల్ రెడ్డి ఒగ్గు గణేష్ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య ఈ సమ యాదయ్య నర్రి పావని నరసింహ తోటి నరేష్ తాసిల్దార్ ఎం కృష్ణ ఎంపీడీవో ఆవుల రాములు గిరిజన ఆశ్రమం పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా జానయ్యయాదవ్ గెలుపుతథ్యం



- 13వ కౌన్సిలర్ వట్టె రేణుక యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా వట్టె జానయ్యయాదవ్ గెలిచి తీరుతారని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి,13వ కౌన్సిలర్ వట్టె రేణుకయాదవ్ ధీమా వ్యక్తం చేశారు.బుధవారం స్థానిక గాంధీ నగర్‌లోని జానయ్య నివాసంలో చింతకాయల జానయ్యయాదవ్ ఆధ్వర్యంలో 4, 5 వార్డులలో గల పలు పార్టీలకు చెందిన వారు బీఎస్పీలో చేరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జానయ్య యాదవ్ మచ్చలేని మనిషి అన్నారు.ఆయనపై నిందలు, అబండాలు, వేయడం సరికాదని తెలిపారు.దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మంత్రి ఇప్పటికైనా తన వక్రబుద్ధిని మార్చుకోవాలని హెచ్చరించారు.రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు మంత్రి కి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బుడిగ మల్లేశ్,నాయకులు కుంభం వెంకన్నయాదవ్, వల్లాల సైదులుయాదవ్, ఆవుల అంజయ్యయాదవ్, మహ్మద్‌చాంద్‌పాషా, ఇరుగు రమణ,మొండికత్తి వెంకన్న, లింగయ్య,శ్రీనివాస్, మొండికత్తి ఈదయ్య, మొండికత్తి శ్రీను, వల్లపట్ల మధు,మొండికత్తి లింగయ్య (మాస్)మొండికత్తి నవీన్, మొండికత్తి దేవయ్య,మొండికత్తి జానమ్మ, బి.నాగునాయక్, పాండే, నాగు, బి.కృష్ణ, బి.రాంకీ సెల్,సతీష్ ,పాగు,శంకర్,లక్ష్మీ, శోభన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

భయంతో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు

- కాంగ్రెస్ లో వీరేశం చేరికతో పోటీదారుల వెన్నులో వణుకు
- కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బత్తుల నవీన్ కుమార్

నవతెలంగాణ-రామన్నపేట



ఏఐసీసీ సమక్షంలో ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన వేముల వీరేశం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా అయన నివాసంలో వీరేశం కలవడంతో భయంతో కొందరు కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బత్తుల నవీన్ కుమార్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమ్ముడు పోయిన కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ డబ్బులకి అమ్ముడు పోయాడని ప్రసారం చేస్తున్నారని ఇది తగదని ఆయన అన్నారు. నిప్పు లాంటి వ్యక్తి వెంకట్ రెడ్డి అని అలాంటి వ్యక్తిపై తప్పుడు కథనాలు రాయడం విడ్డూరం గా ఉందన్నారు. ఇలాంటి వారిపై లీగల్ గా చర్యలు తీసుకోవడానికి వెనకాడ పొమ్మన్నారు. వాస్తవాలు రాసి ప్రజలకి చూపిస్తే మంచిదని ఆయన సూచించారు. వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరికతో కొందరి వ్యక్తులకి మింగుడు పడక ఇలాంటి చిల్లర పనులుకి దారి తీస్తున్నరాన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వేముల వీరేశం కలయికతో పోటీదారుల వెన్నులో వణుకు పుట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన సొంతం పార్టీనే ఎదురించి, మంత్రీ పదవికి సైతం రాజీనామా చేసి అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మీద ఇసిరి కొట్టిన నికార్సైన నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని ఆయన అన్నారు. అలాంటి వ్యక్తి డబ్బులు తీసుకోనీ రాజకీయం చేస్తున్నడని చెప్పితే ప్రజలు నమ్మరని, తన కుమారుని పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని ఆయన తెలిపారు.



సీఎం కేసీఆర్ సారథ్యంలోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గం ప్రగతిపథంలో కొనసాగాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.బుధవారం నియోజకవర్గ కేంద్రంలో కోటి రూపాయలతో నిర్మాణమైన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు.తన సతీమణి కమలకిశోర్‌కుమార్‌తో కలిసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటికే రూ.వేల కోట్లతో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడానికి క్యాంపు కార్యాలయా లన్నారు.అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమాన్ని ఒకపక్క ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు మరోపక్క అమలు చేస్తున్నట్టు తెలిపారు.రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో మరోమారు గులాబీజెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక యుగంధర్‌రావు, రజాక్ ,గుడిపాటి సైదులు,గౌడిచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు పరచాలి

- జిల్లా అదనం కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ- ఆలేరు టౌన్



ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలుపరచాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి ఎం సి సి టీములకు సూచించారు.బుధవారం నాడు ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలుపరిచే ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, సర్వైవల్ స్టాటిస్టికల్ టీమ్, వీడియో సర్వైవల్ టీమ్, వీడియో వీవింగ్ టీములకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవర్తనా నియమావళిపై పూర్తి అవగాహనతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని, ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఎవరూ అతిక్రమించకుండా చూడాలని, ఎన్నికల కోడ్ అమలు లోనికి వచ్చిన క్షణం నుండే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోనికి వస్తుందని, అందుకు గాను ఎన్నికల నిబంధనలను పాటించే విధానంపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన మొదటి రోజు నుండే వంద శాతం పనులు మొదలుపెట్టేలా సిద్ధం కావాలని, ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసిపి శివరామిరెడ్డి, ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలారా.. అధైర్య పడొద్దు

- టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి రవీందర్

నకిరేకల్:'నకిరేకల్ నియోజకవర్గంలో నేను హంగామా రాజకీయాలు చేయలేదు. ప్రజల దగ్గరికి వెళ్లి వారి కష్టనష్టాలను తెలుసుకొని అండగా నిలబడ్డాను. పార్టీని బలోపేతం చేసేందుకు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధైర్యంగా ముందుకు నడిచాను. ఎంపీ కోమటిరెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎవరికి అన్యాయం జరగదని, కార్యకర్తలు ఆ ధైర్యపడ వద్దు' అని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో పాత బీఆర్ఎస్ నుండి కొత్తగా పార్టీలో చేరిన వారు తమతో కలిసి పని చేసినప్పుడే భవిష్యత్తుకు భరోసా అని హుకుం జారీ చేయడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. మొదటినుండి పార్టీ కోసం పనిచేసిన వారికి గ్రామ, పట్టణ కమిటీలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో సముచిత స్థానం కల్పించాలని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. తాను నాలుగున్నర ఏండ్లుగా 6 వేలకు పైగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఖర్చుకు వెనకాడకుండా కార్యక్రమాలు నిర్వహించానన్నారు. నా కష్టాన్ని వెంకటరెడ్డి, పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి, ప్రజాసేవ చేసే అవకాశం ఇస్తుందన్న నమ్మకం తనకుందన్నారు.నియోజకవర్గం లో 50 వేలమంది తో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు యం.డి యూసుఫ్ , రియాజ్ ఖాన్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , అబ్దుల్ మజీద్ , వంటెపాక ప్రసాద్ , వంటెపాక సతీష్ , వంటెపాక నక్షత్ , నర్సింగ్ మహేష్ గౌడ్ , చెనగోని నాగరాజు గౌడ్ , సాయి , నల్గొండ మహేష్ , పందిరి సతీష్ , సాయి పాల్గొన్నారు.

ఈ పంచాయతీ టెక్నికల్ ఉద్యోగుల వంటా వార్పు



నల్గొండ కలెక్టరేట్ : పంచాయతీరాజ్ శాఖలోని ఈ పంచాయతీ టెక్నికల్ విభాగంలో వివిధ హోదాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరసన దీక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉద్యోగులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి. గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి మాలోతు సందీప్, తండు లింగస్వామి, డివిజన్ ఇంచార్జీ ఉనేందర్, గోవిందరాజు, శివ, లచ్చిరాంనాయక్, మహిళా ఆపరేటర్ కోఆర్డినేటర్ రజియాబేగం, నాగవ రాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ



- అధికార పార్టీకి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి రాజీనామా

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పదవికి చల్లా శ్రీలతారెడ్డి బుధవారం రాజీనామా చేశారు.బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు పదవికి,పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్‌కు మెయిల్ ద్వారా పంపారు.కొన్ని రోజులుగా నేరేడుచర్లలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు తెరపడినట్టు తెలుస్తుంది. ఆ పార్టీలో తనదైన ముద్రవేయాలని ఆశపడిన ఆమెకు నిరాశే మిగిలినట్టుగా తెలుస్తుంది.కొన్ని రోజులుగా పార్టీకి దూరంగా ఉంటున్నారు.ఈ నేపథ్యంలో ఆమె పార్టీని వీడుతున్నట్టు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి.అయినప్పటికీ ఆమె వాటిని ఖండించలేదు. ప్రస్తుతం ఆమె నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 13వ వార్డు కౌన్సిలర్ గా తమ పదవికి రాజీనామా చేస్తూ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి తన రాజీనామా లేఖ అందజేశారు. పార్టీ ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసినట్టు ఆమె విలేకర్లకు వెల్లడించారు.ఆమె బీజేపీలోకి వెళ్తున్నందున బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిందని స్థానికులు అంటున్నారు.త్వరలో తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికను ప్రకటిస్తానని తెలిపారు.

గ్రంథాలయ చైర్మెన్‌కు సన్మానం



తిరుమలగిరి: తిరుమలగిరి మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో బుధవారం నూతనంగా ఎంపికైన తిరుమలగిరి మండల గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్‌ను లెక్చరర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లెక్చరర్స్ అసోసియేషన్ మండలఅధ్యక్షులు సంగేపాక ప్రభాకర్ మాట్లాడారు.15ఏండ్లుగా కళాశాలలలో అధ్యాపకుడిగా బోధన చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి బీఆర్ఎస్ మాలిపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.కళాశాలలో లెక్చరర్‌గా బోధన చేస్తూ గ్రంథాలయమండల చైర్మెన్‌గా ఎన్నిక కావడం గొప్ప విషయమన్నారు.కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు మాట్లాడుతూ రాఘవేంద్ర కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ గ్రంథాలయ చైర్మెన్‌గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు.ఆయన మరిన్ని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.నూతన గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానభాండాగారాలన్నారు.దేశంలో అచ్చుయిన గ్రంథాలన్నింటిని సేకరించి, భద్రపరిచి, వినియోగించే వీలు కల్పించేదాన్ని గ్రంథాలయం అంటారన్నారు.గ్రంథాలయాల్లో కేవలం విద్యకు సంబంధించిన అంశాలే కాకుండా మేధాసంపత్తిని పెంపొందించుకోవడానికి ఎన్నో రకాల పుస్తకాలు లభ్యమవు తాయన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌కు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరన్న, లింగయ్య, యాకయ్య, శంకర్, వేమన, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

మేరు సంఘం నియోజకవర్గ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

మేరు సంఘం తుంగతుర్తి నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మున్సిపల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మేర సంఘం సభ్యులు సమావేశమై తొమ్మిది మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.వీరిలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అధ్యక్షులుగా రామగిరి సోమన్న (తిరుమలగిరి), ఉపాధ్యక్షులుగా రామగిరి నగేష్ (గొట్టిపర్తి), కోశాధికారి కీర్తిరాజు (ఈటూరు), కార్యదర్శి కీర్తి సీతా రాములు, ప్రధాన కార్యదర్శిగా రామగిరి ఉపేందర్ (తిరుమలగిరి) లను నూతన కమిటీగా ఎన్నుకున్నారు.



మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మన్న రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.వివిధ శాఖలు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మూడు నెలల పాటు మండలంలో నిర్వహించిన కార్యక్రమాలపై అధికారులు వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ మాట్లాడారు. మండలకేంద్రంలో జాజిరెడ్డిగూడెం విద్యుత్ లైన్స్‌పై ఎక్కడా ఇబ్బంది కలిగినా ఎల్‌సీ తీసుకున్నా రెండు గ్రామాల్లో విద్యుత్‌సరఫరాకు అంతరాయంఏర్పడుతుందన్నారు.దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ఏఈ శ్రీకాంత్‌తో మాట్లాడారు.ఈ సమస్యను పలుమార్లు తెలియజేసినా గతం నుండి అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.కో ఆప్షన్ సభ్యులు ఎండి.అహ్మద్ మాట్లాడుతూ రామన్నగూడెం వద్ద కాస్త వర్షం పడిన గాలివీచిన విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోతుందని అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు.ఏఈ శ్రీకాంత్ మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.ప్రభుత్వం నుండి అంగన్వాడీ భవనం మంజూరైన అంగన్వాడీ భవనాల నిర్మాణంలో ఆలస్యం ఏర్పడుతుందని,వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా వివిధ శాఖల చెందిన అధికారులు జరిగిన అంశాలపై వివరణ ఇచ్చారు.ఈ సమావేశంలో ఎంపీటీసీలు రాచకొండ గీత సురేష్. గంట సుమలత . బిక్కు నాయక్. సర్పంచులు నరసయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే జనసేన పార్టీ ఆవిర్భావం

నవతెలంగాణ-నేరేడుచర్ల

జనం కోసమే పవన్‌కల్యాణ్ జనసేన పార్టీ పెట్టారని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలే లక్ష్యంగా పనిచేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు.పట్టణ కేంద్రంలో బుధవారం ఆ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్రంలో జనసేన పార్టీ 32 నియోజకవర్గాలలో పోటీ చేయనున్నదన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థిగా జాతీయ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అవకాశం ఇచ్చారని తెలిపారు.హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 1500 మంది క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారని జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న సభ్యులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ ఉంటుందని చెప్పారు.నేరేడుచర్ల, పాలకవీడు గరిడేపల్లి మండలాల సభ్యులకు జనసేన కిట్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంపల్లి వెంకట్ చెరుకుపల్లిరామలింగం,పొట్లపల్లిపూర్ణచంద్రరావు,కోమర్ రాజు,శ్రీను, నాగాచారి పాల్గొన్నారు.

20వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నిర్వహించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

20వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నిర్వహించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలోని కోర్టు వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, ఎస్‌కె.రహీం, వేణు,ప్రశాంత్, సాయి,సన్నీ, చందు, గోపీచంద్, కార్తీక్ పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు డిమాండ్ చేశారు. పట్టణంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, నూతన ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను అడ్డుకున్నారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సీఎం కేసీఆర్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులసంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు గీత, అన్నపూర్ణమ్మ, తిరుపతమ్మ, మరియమ్మ, పద్మ,నాగమణి, నారాయణమ్మ, రోజా, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.


మేళ్లచెర్వులో...

మేళ్ళచెర్వు : మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శులు, లక్ష్మి, కమురు సైదమ్మ, నబి,దానయ్య, సునీత, సైదులు, రామయ్య, వాడకొప్పుల లక్ష్మీ, సీత, బుజ్జి, వీరమ్మ, ఎంకమ్మ పాల్గొన్నారు.


గరిడేపల్లిలో...

మఠంపల్లి :మండలకేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు భిక్షాటన చేశారు.ఈకార్యక్రమంలో గిరిజనసంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ బాలూనాయక్, సీఐటీయూ మండలకన్వీనర్ సయ్యద్ రన్‌మియా, శాంతకుమారి, ధనమ్మ,లచ్చీరామ్, గోవిందమ్మ, సాలమ్మ, సత్యవతి, కొమ్ము పద్మ,పిల్లి లక్ష్మీ, భద్రమ్మ,శాంతి, పుష్ప, సోమల జాన్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల :మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను అమలు చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొండపల్లి వరలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని దిర్శించర్ల, కల్లూరు, సోమవారం తదితర పాఠశాలలోని మధ్యాహ్నం భోజన కార్మికులను కలిసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలారామ్మూర్తి, మొగిలిచర్ల రుద్రమ్మ, మంగమ్మ, కృష్ణకుమారి, శంభమ్మ, వెంకమ్మ ,ముత్తమ్మ ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలకేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎండి.యాకుబ్, నాగమణి, పద్మ, అంజయ్య, విజయ, రాజ్యం, స్వరూప, నాగమణి, మాధవి పాల్గొన్నారు.



మఠంపల్లిలో..

క్రీడాకారుల పక్షపాతి సీఎం కేసీఆర్

నవతెలంగాణ-సూర్యాపేట

క్రీడాకారుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.బుధవారం స్థానిక 9 వ వార్డులో క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బత్తులజానీ, బొలెద్దు దశరథ, గుండగానినాగభూషణం 9వ వార్డు యూత్ అధ్యక్షులు మచ్చరాము పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమం చేకూరిందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బతుకమ్మ చీరలను, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన గ్రామాల్లో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌లను మండ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు వారు బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, సర్పంచులు మామిడి వెంకన్న, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రేవతి పరంధాములు, పంచాయతీ కార్యదర్శులు రమేష్‌నాయక్, రాజేష్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట



బతుకమ్మ పండుగ కానుకగా బుధవారం స్థానిక తొమ్మిదో వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మహిళలకు చీరలను పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఆడ పడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా అందించిన చీరలను మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం వార్డులో బతుకమ్మ చీరలను పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రామాంజులరెడ్డి, మెప్మా పీడీ రమేష్‌నాయక్,వార్డు ఆఫీసర్ టీపీ ప్రసాద్, భిక్షం, సీఓ సువర్ణ, బీఆర్ఎస్ట వార్డ్ ప్రధాన కార్యదర్శి దంతాలసాయి ప్రణయ్, డీలర్ శైలజ, ఆర్పీలు విజయరాణి,కోతి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చివ్వెంల

ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నెలకు రూ.18 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలో ఆశాల సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆశాల మండల నాయకురాలు హుస్సేనీ, సైదమ్మ, సక్కుబాయి, అనిత, ప్రమీల, రాణి,విజయ, కవిత, సువర్ణ, శాంతి, మమత పాల్గొన్నారు.




నేరేడుచర్లలో..

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఆశాల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలారామ్మూర్తి డిమాండ్ చేశారు.ఆశాలు కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవ అందించారని , వారి త్యాగాలని ప్రభుత్వం పట్టించుకోకుండా వారిని చిన్నచూపు చూడడం తగదన్నారు.వెంటనే వారికి ఫిక్స్ జీతాలను ఇవ్వాలని, అధికపని భారం తగ్గించాలని కోరారు.పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశాలు తులసి, మంజుల, స్వప్న, వై మంజుల, రజిత, జ్యోతి, పీ.లక్ష్మి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మునగాల : ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కోరారు. ఆశా వర్కర్ల దీక్షా శిబిరాన్ని సందర్శించి సమ్మెకు మద్దతు తెలిపారు.ఆశాల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, వైస్ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


మునగాలలో...

ఎమ్మెల్యే తీరుపై నిరసన జ్వాలా

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని శెట్టిపాలెంలో మహిళపై ప్రవర్తించిన తీరుపై పలు పార్టీలు సంఘాలు బుధవారం నిరసన వ్యక్తం చేశారు .మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై రాస్తారోకో చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్జున్, ఎంపీపీ పుట్టల సునీత కృపయా మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ నాయకుల నియంత పాలన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అధ్యక్షులు మాలి కాంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ,ఎంపీటీసీ పల్లా వీరయ్య, కాంగ్రెస్ నాయకులు బూసిరెడ్డి వెంకటరెడ్డి ,పల్ల వెంకటయ్య ,రవీందర్ రెడ్డి ,పుట్టల శ్రీను ,సతీష్ రెడ్డి ,సందీప్, ప్రవీణ్, విజయలక్ష్మి, పళ్ళ సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులను బెదిరించిన వ్యక్తి క్షమాపణ

స్థానిక ఎమ్మెల్యే మహిళా పట్ల ప్రవర్తించిన తీరుపై తీసిన వీడియో వైరల్ చేశారని విలేకరులను బెదిరించిన వ్యక్తి రిపోర్టర్ల సమక్షంలో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో క్షమాపణ చెప్పాడు. మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ యూత్ లీడర్ దైద జాన్సన్ ఫోన్లో ఎమ్మెల్యే వీడియోలు వైరల్ చేశారని మంగళవారం రాత్రి స్థానిక విలేఖరికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అక్కడికి చేరుకొని తొందరపాటులో మాట్లాడానని మండల విలేకరుల సమక్షంలో క్షమాపణ కోరారు.

మిర్యాలగూడ : గృహలక్ష్మి కింద ఇల్లు అడిగిన మహిళలను దూషించిన ఎమ్మెల్యే భాస్కరరావు వెంటనే క్షమాపణ చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు చేశారు. బుధవారం స్థానికంగా రాజీవ్ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన గౌడ మహిళను గృహలక్ష్మి పథకం కింద మంజూరైన ఇల్లును ఎందుకు తీసేసారని ప్రశ్నించేందుకుగాను మహిళపై ఎమ్మెల్యే భాస్కరరావు నోటికి వచ్చినట్లు బూతు పురాణంతో తిట్టినారని ఆరోపించారు . ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు పొదిలి వెంకన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : బీసీ మహిళను దుర్భాషలాడిన ఎమ్మెల్యే భాస్కరరావు దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బుధవారం దహనం చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల గాజుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షుడు బి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుబ్బయ్య , గోపాల్ దాసు , సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ సద్దాం , గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు , అల్లం నాగరాజు, సిపాయి నాయక్, మైనార్టీ నాయకులు ఖాదర్ , రామయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివ చరణ్, వెంకట శివ ,రాంబాబు ,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మర్రిగూడ

జడ్పీటిసి పాశం సురేందర్ రెడ్డి బుధవారం మర్రిగూడ మండలం కుదాభక్షపల్లి గ్రామంలోని పలు కాలనీలలో అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని.గత ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధి,సంక్షేమాన్ని గాలికొదిలేసాయన్నారు.రానున్న ఎన్నికల్లో కూడా మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్, ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరీష్, మండల ఉపాధ్యక్షులు పందుల పాండు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మాధగోని శేఖరయ్య, వార్డు మెంబర్లు పల్లె మహేందర్, ఆంబోతు లక్ష్మణ్, జాటోతు పూలమ్మ, హనుమంతు,పిఎస్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల నందు ల్యాబ్ అసిస్టెంట్ (2) పోస్టులు,కంప్యూటర్ ల్యాబ్ అసిస్టెంట్(1) పోస్ట్ కు కావలసిన విద్యార్హతలు, అనుభవం కలిగిన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్ సి ఓ అరుణకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాబ్ అసిస్టెంట్ పోస్టుకు బీఎస్సీ ఫిజికల్ సైన్స్ లో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులై ఉండాలని, ల్యాబ్ అసిస్టెంట్ పోస్టుకు బీఎస్సీ కంప్యూటర్ లేదా బిఎస్సి లో కంప్యూటర్ సైన్స్ లో ఆప్షనల్ సబ్జెక్టుగా ఉండి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులై ఉండాలని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 34 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు.ఈ నెల 10వ తేదీలోపు ప్రాంతీయ సమన్వయ అధికారి నల్లగొండ కార్యాలయంలో పొందిన దరఖాస్తు తో పాటు అర్హత ధ్రువీకరణ పత్రాలను జతచేసి అందజేయాలని తెలిపారు. .

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకపక్క విద్యార్థులకు పరీక్షల సమయంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలకు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం పెట్టే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న సుబ్బారెడ్డి గూడెం

- **పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మండలి చైర్మెన్ గుత్తా, ఎమ్మెల్యే భాస్కర రావు**

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ మండలం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భాస్కరరావులు బుధవారం ప్రారంభించారు. 20 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని,30 లక్షల నిధులతో నిర్మించిన యాద్గార్ పల్లి- సుబ్బారెడ్డి గూడెం బిటి రోడ్డు ను ప్రారంభించారు.సుబ్బారెడ్డి గూడెం - సైదులు గుడి వరకు 30 లక్షల నిధులతో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణానికి,. సుబ్బారెడ్డి గూడెం నుండి సోమప్ప గుడి వరకు 20 లక్షల వ్యయం తో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సభలో మాట్లాడుతూ పల్లెలను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు, బంగారు తెలంగాణ నిర్మాణం కోసంకెసిఆర్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.కోట్ల రూపాయల నిధులతో గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, రైతు సంఘం మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు,సర్పంచ్ గజ్జల జయమ్మ కోటిరెడ్డి, రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు సప్పిడి చంద్రారెడ్డి,ఎంపీటీసీ వెలిశెట్టి వీర వేణి, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణ, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంపీ ఓ వీరారెడ్డి, పి ఆర్ ఏ ఈ ఆదినారాయణ, ఉప సర్పంచ్ బీసం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ -మునుగోడు



శ్రమకు తగ్గ ఫలితం పొందేందుకు అంగన్వాడి కార్మికులు చేస్తున్న పోరాటంలో అణచివేసేందుకు అక్రమ అరెస్టులు చేస్తే ఉద్యమాలు ఉవ్వెత్తున లేస్తాయి తప్ప చేసే ఉద్యమాలను ఆపలేరని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు చాపల శీను అన్నారు .బుధవారం హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నా కు మునుగోడు మండల పరిధిలోని అంగన్వాడి టీచర్ , ఆయాలను వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు .అరెస్టు అయిన వారిలో అంగన్వాడీ టీచర్స్ ధనమ్మ , విక్టోరియా , పద్మ , యాదమ్మ , పద్మ తదితరున్నారు.

మిర్యాలగూడ : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని చలో ఢిల్లీకి తరలివెళ్తున్న సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లును వన్ టౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేవరకు పోరాటం సాగుతుందని తెలిపారు.

చండూరు : చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు చండూరు మండలం నుండి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులువారితోపాటు సిఐటియు నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్, ఏఐటీయూసీ నాయకులుదోటి వెంకన్న, కే దారి, నాగమణి, సత్తమ్మ తారక, జగదీశ్వరి, సునీత, అనంతలక్ష్మి, అండాలు తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ- చిట్యాల




అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘాల జేఏసీ పిలుపుమేరకు బుధవారం మండలంలోని స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట తపాలా ఉద్యోగులు ఒక రోజు సమ్మె నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని,పెన్షన్ తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని, సీనియర్లకు సర్వీస్ ప్రకారంగా అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నల్గొండ డివిజన్ సహాయ కార్యదర్శి హరీష్ కుమార్, అంతటి నరసింహ, జానీ పాషా, నాగేశ్వరరావు, రవీందర్, భార్గవ్ రామ్, యాదగిరి ,రవి ,శివ ,స్వామి, మహేష్ ,వహీద్ ,చందన, స్వప్న, దివ్య ,వాణి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ :కమలేష్ చంద్ర కమిటీ లోని అనుకూల సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ముందు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డివిజన్ కార్యదర్శి వి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జిడిఎస్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మెడికల్ సౌకర్యం కల్పించి, గ్రాట్యుటీ 5 లక్షలు పెంచాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ ,సర్వీస్ ఇంక్రిమెంట్లు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెకు సంఘీభావంగా దేవరకొండ సబ్ డివిజనల్ అధికారి మదన్మోహన్ ,ఎస్ పి ఎం హిమ్లా నాయక్, సంఘీభావం తెలిపారు. ఈ ధర్నా లో డివిజన్ కోశాధికారి ఎల్ .దామోదర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటయ్య ,రామకృష్ణ ,హనుమంతు, మదన్, మదనమ్మ ,సునీత, వాణి ,అనూష, అనిత, నారయ్య ,యాదయ్య ,జయరాం ,శేఖర్, పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుడు మృతి

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు,మాజీ మండల గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు తిప్పర్తి లింగయ్య(45) మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గత 25 సంవత్సరాలుగా లింగయ్య గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి.ప్రస్తుతం మండల నాయకులుగా కొనసాగుతున్నారు.లింగయ్య మృతి పట్ల సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ,కార్మికులు సంతాపం ప్రకటించారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక

నవతెలంగాణ - నార్కట్ పల్లి

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు అండ్ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ఎంపికకు సంబంధించిన ఎంజీయూ పరిధిలోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల నుంచి వాలంటీర్ల ఎంపిక తమ కార్యాలయం నందు నిర్వహించినట్లు ఎన్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డా టి గీత ఎన్ఎస్ఎస్ డిప్యూటీ స్టేట్ ఆఫీసర్, సైదా నాయక్ యూత్ ఆఫీసర్ ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ డైరెక్టరేట్ , డా మద్దిలేటి ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సంయుక్తంగా ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు ఎంపికకు హాజరయ్యారు. ఎంపికలో రన్నింగ్ మార్చ్ పరేడ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంగ్లీష్ హిందీ నాయకత్వ లక్షణాలు కల్చరల్ అంశాలలో ప్రతిభ ఆధారంగా ఎంపిక జరిగినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి ముగ్గురు బాలికలు వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్ కు 2023 పంపానున్నారు. ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల జాబితాను, రాష్ట్ర కార్యాలయం వారు తదుపరి ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ లు మాధవి, మీనమ్మ భావన, డా మురళి, డా శ్రీనివాస్ రెడ్డి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ - నాంపల్లి

నాంపల్లి మండలంలో బుధవారం డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయటానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి రానున్న నేపథ్యంలో గత 20 రోజుల నుండి నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రజాసంఘాల, అఖిలపక్ష పార్టీల నాయకులను బుధవారం తెల్లవారుజామునే నాంపల్లి పోలీసులు తమ అదుపులోకి తీసుకొని మర్రిగూడ పోలీస్ స్టేషన్‌కుతరలించారు అరెస్టు అయిన వారిలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, బిజెపి మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, బీజేవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరిగి సుధాకర్, బీఎస్పీ మండల నాయకులు ఎదుల్ల పృధ్వి, డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి మహారాజ్, మండల అధ్యక్షుడు ఇరిగే చిరంజీవి, కాంగ్రెస్ నాయకుడు పల్లేటి ప్రభాకర్, డీఎస్పీ మండల నాయకుడు పెరుమళ్ళ రాంబాబు, తదితరులు ఉన్నారు.

దేవరకొండ : అక్రమ అరెస్టులను ఖండించాలని సిఐటియు జిల్లా సహా కార్యదర్శి నల్లా వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి దేవరకొండకు వస్తున్న సందర్భంగా ముందస్తుగా వివిధ పార్టీల కార్యకర్తలతో పాటు, వెంకటయ్యను అరెస్టు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థి సంఘాల తరగతుల బహిష్కరణ

నవ తెలంగాణ - నార్కట్‌పల్లి

కాంట్రాక్టు అధ్యాపకుల నిరసనకు మద్దత్తుగా బుధవారం విద్యార్థి సంఘాల స్వచ్ఛందంగా తరగతుల బహిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ న్యాయమైన ఉపాధ్యాయుల డిమాండ్ ను ప్రభుత్వం మన్నించి క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సంఘం బాధ్యులు అభినవ్, స్వేరో సంఘం బాధ్యులు ఆదర్శ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.